నొక్కుడే..నొక్కుడు!



ఏలూరు రూరల్/ఏలూరు టూటౌన్, మే 12: ఎన్నికల వేళ ఓట్లు కొనుగోలు అనేది సాధారణ విషయం. ఎన్నికల కమిషన్ స్పెషల్ పార్టీలను ఏర్పాటు చేసిన యంత్రాంగం హడావుడి చేసినా నోట్ల ప్రవాహం సాగుతూనే ఉంది. నోట్ల పంపిణీ ఈసారి అభ్యర్థులకు సంకటంగా మారింది. ఓటర్ లిస్ట్‌ల ప్రకారం బూత్‌ల వారీగా ఓటర్లకు డబ్బులు పంపిణీకి స్థానికంగా ఉండే నమ్మకస్తులైన నాయకులకు అభ్యర్థులు పార్టీల ఎన్నికల షెడ్యూల్‌కు ముందే నగదు సర్దుబాటు చేశారు. ఒక్కొక్కరికి వెయ్యి నుంచి 1500 వరకు పంచి పెడుతున్నారు. ఇదే ఇప్పుడు వ్యతిరేఖతను తీసుకొస్తోంది. సగం మందికే డబ్బులు ఇవ్వడం అది కూడా వీధుల్లో ఒకటికి రెండుసార్లు తిప్పడం, తప్పనిసరిగా ఓటర్‌స్లిప్ ఉండాలని చెప్పడంతో ఓటర్లను సహనం కోల్పోతున్నారు. ఓటర్ స్లిప్ చూసిన తర్వాతే నగదు అందిస్తున్నారు. ఒక ఇంట్లో ఐదు ఓట్లు ఉంటే రెండిం టికే డబ్బులు చేతిలో పెట్టి మిగతా వాటికి డబ్బులు తీసుకొస్తామంటూ అక్కడి నుంచి వెళ్లిపోతున్నారు. కొన్నివార్డుల్లో ఓటర్లు డబ్బులు పంపిణీ కోసం నియమించిన వారి ఇంటివద్ద ఎదురు చూస్తున్నారు. అపార్ట్‌మెంట్‌లు, ఇతర పోలింగ్‌బూత్‌కు షిఫ్ట్ అయినా వారికి ఇవ్వడం లేదు. ఒకే ఏరియాలో కొంతమందికి డబ్బులిచ్చి మరికొంతమందికి ఇవ్వలేదు. ఈసారి ఓటుకు రేటు ఎక్కువగా ఉండటంతో ఓటర్లు తమ ఓటు స్లిప్పులను పట్టుకుని తిరుగుతున్నారు. అయితే స్థానిక నాయకులు పెద్ద మొత్తంలో సొమ్ములు నొక్కేయడంతో సమస్య తలెత్తుతోంది.

రంగంలోకి పోలీసు బలగాలు

ఏలూరు క్రైం, మే 12 : సార్వత్రిక ఎన్నికలు జిల్లాలో సోమవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరగనున్న నేపథ్యంలో పోలీసు బలగాలు ఎన్నికల అధికారులు, సిబ్బందితో రక్షణ వల యంగా రంగంలోకి దిగారు. ఆదివారం ఉదయం నుంచి నియోజక వర్గాల్లోని పోలింగ్ స్టేషన్లకు సంబంధించి ఎన్నికల అధికారులు ఈవీఎం బాక్స్‌లు, ఎన్నికల సామగ్రి తీసుకుని పోలింగ్ స్టేషన్లకు వెళ్లారు. వీరికి రక్షణగా కేంద్ర సాయుధ బలగాలను నాగాలాండ్‌కు చెందిన ఇండియన్ రిజర్వు పోలీసులను నియమించారు. రూట్ మొబైల్స్‌ను ఏర్పాటు చేశారు. ప్రత్యేక బస్సుల్లో వీరంతా సాయంత్రానికి సంబంధిత పోలింగ్ స్టేషన్లకు చేరుకున్నారు. భద్రత వలయంతో ఈవీఎం బాక్సులను భద్రపరిచారు. ఆదివారం సాయంత్రం ఎన్నికల అధికారులు పోలింగ్ స్టేషన్లకు వచ్చిన మరుక్షణం నుంచే ఆయా ప్రాంతాలను పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. పటిష్టమైన మూడంచెల భద్రత వలయాన్ని ఏర్పాటు చేశారు. ఎక్కడ ఏ సంఘటన జరిగిన ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ బృందాలను రంగంలోకి దించడానికి సిద్ధంగా ఉంచారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో అదనపు కేంద్ర బలగాలను రిజర్వులో పెట్టి ఉంచారు. ఆదివారం రాత్రి ప్రత్యేక నిఘా బృందాలు ఆయా గ్రామాలు, ఆ పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉన్న ఓటర్ల నివాస ప్రాంతాల వైపు తిరుగుతూ పరిస్థితిని అంచనా వేశారు. ఇప్పటికే పోలీసులు గుర్తించిన రాజకీయ సమస్యాత్మక గ్రామాల్లో అదనపు బలగాలను ఏర్పాటు చేశారు. రౌడీషీటర్లు, ట్రబుల్ మంగర్స్ పై నిఘా పెంచారు. ఎవరైనా ఓటర్లను బెదిరించినా, ప్రలోభాలు పెట్టినా సహించేది లేదని ఇప్పటికే అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల ప్రత్యేక సీనియర్ ఐపీఎస్ అధికారులు వివిధ ప్రాంతాలను పరిశీలించారు. స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్సు, ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, రూట్ మొబైల్స్‌లతో పోలింగ్ కేంద్రాల వద్ద నిరంతర నిఘా ఏర్పాటు చేశారు. ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఇప్పటికే సూచించారు.



ప్రత్యేక బలగాల బందోబస్తు నడుమ ఎన్నికల సామగ్రితో బయలు దేరిన ఎన్నికల సిబ్బంది

ఓటుకు సిద్ధం

నేడే పోలింగ్.. ఏర్పాట్లు పూర్తి



- మొత్తం ఓటర్లు : 16,37000
- పోలింగ్ కేంద్రాల సంఖ్య : 1744
- మాక్ పోలింగ్ : తెల్లవారు జామున 5.30గం.లకు
- పోలింగ్ సమయం : ఉదయం 7 నుంచి సాయంత్రం 6గంటల వరకు
- జిల్లాలో పోలింగ్ జరిగే నియోజకవర్గాలు : పోలవరం, చింతలపూడి, దెందులూరు, ఏలూరు, ఉంగుటూరు, నూజివీడు, కైకలూరు
- పోలింగ్ సెక్టార్లు : 193
- పోలింగ్ సిబ్బంది సంఖ్య : 16 వేలు
- పోలీస్ సిబ్బంది సంఖ్య 4 వేలు
- పోలీస్ సౌకర్యం లేని పోలింగ్ కేంద్రాలు : ఐటీడీఏ పరిధిలో 13
- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు : 415
- వెబ్ క్యాస్టింగ్ జరిగే కేంద్రాలు : 1,069
- దివ్యాంగ ఓటర్లకు వీల్‌ఛైర్లు : 1,100
- వినియోగించుకున్న పోస్టల్ బ్యాలెట్లు : 15,615



- నియోజకవర్గ కేంద్రాల్లో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు
- ఎన్నికల సామగ్రితో పోలింగ్ కేంద్రాలకు తరలింపు
- తెల్లవారుజామునే అన్ని కేంద్రాల్లో మాక్ పోల్
- ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ ఆరంభం
- ఎన్నికల విధుల్లో 20వేల మంది సిబ్బంది
- అంతా రెడీ : కలెక్టర్ ప్రసన్న వెంకటేశ్

ఎంపీ బరిలో 13 మంది..
7 అసెంబ్లీ స్థానాల్లో 86 మంది..



(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి) :

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఏలూరు లోక్‌సభ మరో ఏడు అసెంబ్లీ స్థానాలకు నేడు పోలింగ్ జరగనుంది. ఇన్నాళ్ళు సుదీర్ఘ కసరత్తు చేసిన అధికారులు ఆ మేరకు పోలింగ్ సజావుగా సాగేలా ప్రశాంతంగా ముగిసేలా తుది ఏర్పాట్లు చేశారు. ఏలూరు జిల్లా వ్యాప్తంగా పోలింగ్ సిబ్బందిని ఆదివారం నిర్దేశించిన పోలింగ్ కేంద్రాలకు తరలించారు. జిల్లా ఎన్నికల అధికారి ప్రసన్న వెంకటేశ్ దగ్గర ఉండి మరీ ఈ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈవీఎంలు ఇతర పోలింగ్ సామగ్రిని ఎన్నికల సిబ్బందికి క్రమ పద్ధతిలో అందించి ముందుగానే ఏర్పాటు చేసిన వాహనాల్లో ఆయా ప్రాంతాలకు తరలించారు. నిర్దేశించిన నియోజకవర్గ కేంద్రాల్లో ఈ తరహా ఏర్పాట్లన్నీ సవ్యంగానే సాగాయి. పోలింగ్ నిర్వహణకు వీలుగా నియమించిన అధికారులు, సిబ్బంది ఎక్కడా గైర్హాజరు కాకుండా విధులకు హాజరయ్యారు. పోలింగ్‌కు అనుగుణంగా ఆదివారం నుంచే అసలు ప్రక్రియ ప్రారంభమైంది.

తెల్లవారుజామునే మాక్ పోలింగ్

జిల్లా వ్యాప్తంగా 1,744 పోలింగ్ కేంద్రాల్లో సుమారు 16 లక్షల పైబడి ఓటర్లు తమ ఓటు హక్కును సోమవారం వినియోగించుకోబోతున్నారు. ఓటర్ల రాక పోకలకు అనువైన మార్గ నిర్దేశం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ గీత దాటొద్దంటూ అటు రాజకీయ పక్షాలకు ఇటు రెచ్చిపోయి వ్యవహరించే వారికి ఇప్పటికే చివరి వార్నింగ్ ఇచ్చారు. అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో పోలింగ్ కేంద్రాలకు ఇప్పటికే సిబ్బంది తరలింపు జరిగినందున సోమవారం తెల్లవారుజామున 5.30 గంటలకు మాక్ పోల్ నిర్వహిస్తారు. అంటే ఈవీఎంల పనితీరు సక్రమంగా ఉందా.. లేదా అనేది ఒకే సమయంలో అన్ని పోలింగ్ కేంద్రాల్లో మాక్ పోల్ చేస్తారు. ఒకవేళ ఎక్కడైనా ఈవీఎంలు మొరాయించిన వాటిని తక్షణం తొలగించి ప్రత్యామ్నాయంగా కొత్త వాటిని ఏర్పాటు చేసేందుకు సెక్టార్ ఆఫీసర్ల వద్ద రెండు మూడు ఈవీఎంలను అదనంగా ఉంచుతారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంల పనితీరు ఓ గాడిన పడిన తర్వాత 7 గంటల నుంచి పోలింగ్ కేంద్రాల్లోకి ఓటర్లను అనుమతిస్తారు. పోలింగ్ కేంద్రాల వద్ద 200 మీటర్ల మేర 144 సెక్షన్ విధించి తొక్కిసలాటలు ఇతరత్రాలు ఏమీ లేకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. పోలింగ్ కేంద్రం లోపలికి ఓటర్లను తప్ప అనుమతి లేని వారెవరిని పోలింగ్ ఆరంభం నుంచి ముగిసే అంత వరకు అనుమతించరు.

1,069 కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్

ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా గుర్తించిన 1,069 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్‌కు అనువుగా అన్ని ఏర్పాట్లు చేశారు. పోలింగ్ ఆరంభం దగ్గర నుంచి ఆయా కేంద్రాల్లో సిబ్బంది ఓటర్ల కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తారు. పోలింగ్ ప్రశాంతంగా ఒడిదుడుకులు లేకుండా సాగేందుకే ఎన్నికల సంఘం వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసింది. వీటికి తోడు గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లోనూ తగినంత ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు.

ఫోన్ సౌకర్యం లేని కేంద్రాలు

జిల్లాలో బుట్టాయిగూడెం ఐటీడీఏ పరిధిలో పలు పోలింగ్ కేంద్రాలకు సమాచారం నిమిత్తం ఫోన్ సౌకర్యం లేకుండా పోయింది. ఆ కేంద్రాలన్నింటిలోనూ పోలింగ్ సజావుగా సాగేలా మైక్రో అబ్జర్వర్లను నియమించారు. దీనికి తోడు ఎప్పటికప్పుడు వీడియో రికార్డింగ్ చేయడం, పరస్పర సమన్వయానికి వీలుగా వీహెచ్ఎఫ్ సెట్‌లను అందించారు. మరోవైపు పోలవరం నియోజకవర్గంలో వేలేరుపాడు మండలం కాకిసనూరు గ్రామానికి పోలింగ్ సిబ్బంది గోదావరి నది దాటి వెళ్ళాల్సి ఉంది. దీనికి అనువుగా పోలింగ్, పోలీస్ సిబ్బంది కోసం ప్రత్యేక బోట్‌ను ఏర్పాటు చేశారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లోనూ మండుటెండల దృష్ట్యా షామియా నాలు ఏర్పాటు చేసి తాగునీటి సౌకర్యం కల్పించడంతో పాటు హెల్త్ క్యాంపులను, అంబులెన్స్‌లను సిద్ధం చేశారు.



ఏలూరు కోటదిబ్బ జూనియర్ కళాశాలలో బ్యాలెట్ బాక్సులు, ఇతర సామగ్రిని పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రసన్న వెంకటేశ్

ఏర్పాట్లు పూర్తి : కలెక్టర్

నేడు జిల్లా వ్యాప్తంగా జరిగే పోలింగ్‌కు అనువుగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేశ్ ప్రకటించారు. నియోజకవర్గ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, హాజరైన సిబ్బంది, చేసిన ఏర్పాట్లపై ఆదివారం ఆయన పర్యవేక్షించారు. స్థానిక కోటదిబ్బ లోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను పరిశీలించారు. ప్రతీ ఒక్కరూ పోలింగ్ కేంద్రానికి వెళ్ళి ఓటుహక్కు ను వినియోగించుకున్నపుడే ప్రజాస్వామ్య పండుగకు సార్థకత ఏర్పడుతుందని, ప్రతీ ఒక్క ఓటు విలువైనదేనని అది ప్రజా స్వా మ్యానికి పునాది అన్నారు. పోలింగ్ కేంద్రానికి వెళ్ళి స్వేచ్ఛగా ఓటు హక్కను వినియోగించుకోవాలని ఈ దిశగా ఓటర్లను చైతన్య పరిచామన్నారు.

అందుబాటులో వీల్ చైర్‌లు..

విభిన్న ప్రతిభావంతులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలింగ్ కేంద్రాల్లోనూ 1100 పైగానే వీల్‌ఛైర్‌లను అందుబాటులోకి తెచ్చి సిబ్బందిని నియమించారు.

పటిష్ఠ బందోబస్తు ఏర్పాట్లు : ఐజీ అశోక్ కుమార్



పెదవేగి, మే 12 : ఎన్నికల సమయంలో నమోదయ్యే కేసులు జీవితకాలం వెంటాడుతాయని ఏలూరు రేంజ్ ఐజీ జీవీజీ.అశోక్‌కుమార్ అన్నారు. అది వారి బంగారు భవిష్యత్ ను నాశనం చేస్తుందని, యువత ఇలాంటి ఘటనలకు దూరంగా ఉండాలన్నారు. ఎస్పీ డి.మేరీ ప్రశాంతితో కలిసి పెదవేగిలో పోలింగ్ కేంద్రాలను ఆదివారం సాయంత్రం పరిశీలించిన ఆయన యువతకు హితబోధ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రజలు నిర్భయంగా, నిష్పక్షపాతంగా తమ ఓటుహక్కును వినియోగించుకోవడానికి అనువుగా పటిష్ఠ బందో బస్తు ఏర్పాట్లు చేశామన్నారు. సున్నిత ప్రాంతాల్లో అదనపు బలగాలను ఏర్పాటు చేశామని, రౌడీషీటర్లు, సమస్యలను సృష్టించేవారిపై నిఘా ఏర్పాటు చేశామని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించాలని చూస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు ఎస్పీ డి.మేరీ ప్రశాంతి, నూజివీడు డీఎస్పీ లక్ష్మయ్య, పెదవేగి సీఐ కె.శ్రీనివాసకుమార్, ఎస్ఐ రాజేంద్రప్రసాద్ ఉన్నారు.

ఓటర్లతో మర్యాదగా నడుచుకోండి : ఎస్పీ మేరీ ప్రశాంతి

ఏలూరు క్రైం/నూజివీడు,మే 12 : ఓటు హక్కు వినియోగించుకోవడానికి వచ్చే వారిపట్ల మర్యాద పూర్వకంగా నడుచుకోవాలని జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి ఆదేశించారు. జిల్లాలోని ఎన్నికల విధుల్లో ఉన్న పోలీసు సిబ్బంది అధికారులతో ఎస్పీ మేరీ ప్రశాంతి ఎన్నికల సిబ్బందికి పలుసూచనలు, ఆదేశాలు జారీ చేశారు. సార్వత్రిక ఎన్నికలు సందర్భంగా ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకునేందుకు పటిష్టమైన రక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మహిళలు, వృద్ధులకు పోలీసు అధికారులు, సిబ్బంది తమ సహాయ సహకారాలు అందించాలన్నారు. ఓటు హక్కు వినియోగించుకునేవారి పట్ల దురుసుగా ప్రవర్తించ రాదన్నారు. ఎన్నికల కమీషన్ వారి ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రానికి 100 మీటర్లు, 200 మీటర్ల దూరంతో ముగ్గులతో మార్కింగ్ చేయాలని ఆదేశించారు. ఎవరు పోలింగ్ స్టేషన్ల వద్ద ప్రచారం చేయకుండా చూడాలన్నారు. ఓటు వినియోగించుకునే వ్యక్తులు ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్‌ను పోలింగ్ కేంద్రంలోకి తీసుకువెళ్లనీయకుండా చూడాలన్నారు. సెల్‌ఫోన్లు కూడా అనుమతించరాదని వాటిని బయటే ఉంచాలన్నారు. ఎటువంటి ఘటనలకు తావులేకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణ కోసం ప్రతి ఒక్కరు కష్టపడి ఉద్యోగ నిర్వహణ చేయాలని సూచించారు. నూజివీడు పట్టణ, రూరల్, చాట్రాయి మండలాల్లోని పోలింగ్ స్టేషన్‌లను ఎస్పీ ఆకస్మిక తనిఖీ చేశారు.



ఏలూరు నుంచి ఎన్నికల సామాగ్రితో బయలు దేరుతున్న సిబ్బంది

ఎన్నికల సామగ్రి తరలింపు..

ఏలూరు సిటీ, మే 12 : జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజక వర్గాలకు ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుంచి ఎన్నికల సిబ్బంది ఎన్నికల సామగ్రిని ఆదివారం తీసుకెళ్లారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 1,744 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి పోలింగ్ సామగ్రిని అత్యంత భద్రత నడుమ బస్సులలో తరలించారు. ఏలూరు, ఉంగుటూరు, దెందులూరు, చింతలపూడి, పోలవరం, నూజివీడు, కైకలూరు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుంచి పోలింగ్ సామగ్రిని తరలించారు. ఉంగుటూరు నియోజక వర్గంలో 214, దెందులూరు-239, ఏలూరు-213, పోలవరం-284, చింతలపూడి- 273, నూజివీడు- 286, కైకలూరు నియోజకవర్గంలో 235 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ బరిలో 13 మంది అభ్యర్థులు ఉండగా, జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజక వర్గాల్లో పోటీలో మొత్తం 86 మంది అభ్యర్థులు ఉన్నారు. ఉంగుటూరు నియోజకవర్గంలో 12 మంది, దెందులూరు -15, ఏలూరు-14, పోలవరం-12, చింతలపూడి-8, నూజివీడు-10, కైకలూరు నియోజకవర్గంలో 15 మంది అభ్యర్థులు ఎన్నికల్లో పోటీలో ఉన్నారు.

అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఓటర్లు

నియోజకవర్గం	పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం
ఉంగుటూరు	1,01,545	1,04,886	6	2,06,437
దెందులూరు	1,08,915	1,15,089	9	2,24,013
ఏలూరు	1,12,426	1,22,872	47	2,35,345
పోలవరం	1,23,760	1,31,212	9	2,53,981
చింతలపూడి	1,34,295	1,38,733	41	2,73,069
నూజివీడు	1,18,104	1,20,867	10	2,38,981
కైకలూరు	1,01,196	1,04,404	4	2,05,604
మొత్తం	**7,99,241**	**8,38,063**	**126**	**16,37,430**



దెందులూరు నియోజకవర్గ డిస్ట్రిబ్యూషన్ కేంద్రమైన వట్లూరు సీఆర్‌ఆర్‌రెడ్డి మహిళా కాలేజ్‌లో ఎన్నికల సిబ్బందికి సూచనలు చేస్తున్న జేసీ లావణ్యవేణి

గాలి ఎటువైపో..!



ఓటర్ దేవుళ్ళు కరుణించేలా... కోరిన కోర్కెలు తీర్చారు. గడపగడపకు వెళ్ళారు. వాగ్దానాలు వరదలా సాగాయి. ఓటుకి రేటు కట్టి మరీ చేతికి అందించారు. తెల్లవార్లు ఇళ్ల చుట్టూ ప్రదక్షిణలు చేశారు. కులాల వారీగా కొందరితే ఓట్లు వేయించుకున్నారు. మహిళలతో దేవుడిమీద ప్రమాణం చేయించారు. ఎంతచేసినా ఎక్కడో ఏదో వెలితి. నేడు పోలింగ్ రానే వచ్చింది. అనుకున్నది అనుకున్నట్లుగా తమ లక్ష్యాలు చేరుకుంటామా? లేదా? అనేది అభ్యర్థుల్లో పితలాటకం.ప్రత్యేకించి ఏలూరు లోక్‌సభ స్థానానికి ప్రధాన పార్టీ టీడీపీ నుంచి పుట్టా మహేష్ యాదవ్ కుమార్‌తో సహా మరో 12 మంది పోటీ పడుతున్నారు. అదే ఏడు అసెంబ్లీ స్థానాల్లో ఎక్కడా పదిమందికి తగ్గకుండానే ప్రచారంలో ఢీ కొంటున్నారు.

- ఓటర్లను ఆకట్టుకోవడానికి ప్రలోభాలు ఎన్నో
- రేయింబవళ్లు నోట్ల పంపకం
- సామాజిక వర్గాల వారీగా కొన్నిచోట్ల వేలంపాటలు
- గెలుపు మాదంటే మాదేనంటూ అభ్యర్థుల వాదనలు
- గతం కంటే పోలింగ్‌శాతం పెరిగితే ఫలితాలు ఏవైపు ఉంటాయనేదే ఇప్పుడు సస్పెన్స్

(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి) :

తమకే ఓటు వేయాల్సిందిగా ఓటర్ దేవుళ్ళను అభ్యర్థించారు. కొందరేమో కుల అస్త్రం ప్రయోగించగా, ఇంకొందరేమో మనీ అస్త్రం సంధించారు. వారం, వర్జం తేడా లేకుండా పంపకాలే పంపకాలు. కాని ఈ ఐదేళ్ళలో ఎదురైన అనుభవాలు? నష్టపరిచిన సంఘటనలు విచ్చలవిడి తనం, దాడులు, దౌర్జన్యాలు రికార్డు స్థాయిలోనే ఉన్నాయి. అయినా మభ్యపరిచేందుకు వైసీపీ దుందుడుకుగా వ్యవహరించింది. ఓటర్లను ప్రలోభ పరిచేందుకు చేయని పని అంటూ ఏదీ లేదు. తెల్లవారు జాము వరకు జాతర మాదిరిగా వైసీపీ అనుకూలురు తిరుగుతూనే ఉన్నారు. ఒక్కో నియోజకవర్గం నుంచి రూ.పది నుంచి రూ.15 కోట్లు విచ్చలవిడిగా ఓటుకు లెక్కకట్టి మరీ విసిరారు. తమకే ఓటు వేయాలంటూ ఇంకొన్నిచోట్ల బెదిరించారు కూడా, అయినా కార్యకర్తలు, నేతలు సమయమనంతో వ్యవహరించారు. ఏ ఊరికి ఆ ఊరిలోనే వైసీపీని కట్టడిచేస్తూ ప్రజామద్దతుకు యజ్ఞం చేశారు. రెచ్చగొట్టే చర్యలకు దిగినా... నష్టపరుస్తామంటూ బెదిరించినా సైలెంట్‌గానే కార్యరంగంలోకి దిగారు. సుమారు 52 రెండురోజుల పాటు ఓటర్లను ఆకట్టుకోవడానికి వారి మద్దతు పొందేందుకు కూటమిలో టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు అవిశ్రాంతిగా కష్టమోర్చాయి. ఓటర్ల జాబితాలను తారుమారు చేసేందుకు కొందరు ఓటర్లను బలవంతంగా జాబితా నుంచి తప్పించేందుకు మూడునెలల ముందే వైసీపీ కుట్రలు చేసినా వీటిని సమర్థవంతంగా కూటమి ఎదుర్కొకలిగింది. స్థానిక నేతలే కూటమిలో నిజమైన హీరోలు. స్వచ్ఛందంగా కూటమి గెలవాలనే ఒకేఒక లక్ష్యంతో వేసిన అడుగు వెనక్కి తీయకుండా ఇప్పటివరకు ముందుకు సాగుతూనే వచ్చారు. దీంతో ఇప్పటికే ఓటర్ల జాబితాలో టీడీపీ అనుకూల పేర్ల తొలగింపు దాదాపు తగ్గినట్లే అయింది.

పోలింగ్ శాతంపైనే అందరి దృష్టి

ఈసారి జరిగే సార్వత్రిక ఎన్నికల్లో అభ్యర్థుల భవితవ్యంపై మిగతావారంతా ఎలా పందేలు కాస్తున్నారో సమాంతరంగా ఓటింగ్ శాతం గడిచిన ఎన్నికల్లో కంటే తరుగుదల... మెరుగుదల అనే దానిపైన ఫలితాలు ఆధారపడతాయని అంచనా వేస్తున్నారు. గతంలో 88 శాతం మేర పోలింగ్ నమోదు కాగా ఇప్పుడు అది 90 శాతం చేరుకునే లక్ష్యంలో అధికారులు ఉన్నారు. ఓటర్లను చైతన్యపరిచేందుకు ఎక్కడికక్కడ సమావేశాలు ఏర్పాటు చేశారు. ఇదే తరుణంలో గత ఎన్నికల్లో కొన్ని నియోజకవర్గాల్లో అతితక్కువ మెజార్టీతోనే అప్పటి అభ్యర్థులు గెలిచారు. వీటన్నింటిని ఇప్పుడు కోడీకరించి అప్పటి టీడీపీ వ్యతిరేఖత ఉండగా, ఇప్పుడు దానికి రెండింతలుగా వైసీపీ వ్యతిరేఖత కొట్టొచ్చినట్లు కనబడుతోందని గాలి కూటమి వైపేనంటూ ఇంకొందరు విశ్లేషణకు పందేలకు దిగుతున్నారు. ఓటర్లను మభ్యపెట్టడంలో మాత్రం అన్నిపార్టీలు దాదాపు పోటీలు పడ్డాయి.

●ఎవరి అంచనా వారిది..

సోమవారం జరగబోయే పోలింగ్‌లో ఓటర్ల మద్దతు ఎవరికి ఉంటుందనే దానిపై అభ్యర్థులంతా ఎవరంతటివారీగా ఇప్పటికి అంచనాకు వచ్చేశారు. ఏలూరు పార్లమెంట్‌లో నువ్వానేనా అన్నట్లుగా తొలుత టీడీపీ, వైసీపీ పక్షాన పోటీ సాగినా, ఆ తదుపరి జరిగిన మార్పులు, చేర్పుల్లో కూటమికే అనేక నియోజకవర్గాల్లో మద్దతు పెరిగిందనే అంచనాల్లో సీనియర్ నేతలు ఉన్నారు. ఏలూరు లోక్‌సభ స్థానం పరిధిలో దెందులూరు నియోజకవర్గంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా పోలింగ్ జరగబోతోంది. ఈ నియోజకవర్గం పైనే అధికారులు దృష్టిపెట్టారు. కొట్లాటలు, దౌర్జన్యాలకు ఆస్కారం ఉన్నందున ముందస్తు చర్యలకు దిగుతున్నారు. ఇదే నియోజకవర్గంలో ఏ పార్టీ అభ్యర్థి గెలుస్తాడు అనే దానిపై ఇప్పటికే రూ.కోట్లలో పందేలు సాగాయి. టీడీపీ అభ్యర్థి చింతమనేని ప్రభాకర్‌కు అనుకూల వ్యతిరేక పందేలు జిల్లాలోనే కాకుండా జిల్లాయేతర ప్రాంతాల్లోనూ జోరుగా పందేలు సాగాయి. జనసేన, పోలవరం, ఉంగుటూరులలో గట్టెక్క గలరని కొందరు బెట్టింగ్‌లకు దిగారు. జిల్లా వ్యాప్తంగా ఏడుస్థానాల్లో ఎవరిబలం ఎంత ఎన్నిసీట్లు గెలుచుకుంటారు అనే దానిపైనే పందేలు సాగాయి. ఎన్నికల కమిషన్ నియ మావళికి అనుగుణంగా సర్వేలు జరగక పోయినా స్థానికంగా ఏ పార్టీకి ఆ పార్టీ అభ్యర్థులు అనుకూలురే అంచనా వ్యూహం అమలు పరిచారు. ఏలూరు జిల్లాలో కూటమి అత్యధిక స్థానాలు కైవశం చేసుకోగలరనే రీతిన అన్నిచోట్ల పందేలు సాగాయి. ఏలూరు లోక్‌సభ స్థానంలో కూటమి అభ్యర్థి గెలుస్తారనేదాని పైన పందేలు ఈ రకంగానే జోరుగా సాగాయి.





బస్సులు లేకపోవడంతో వచ్చిన బస్సే దిక్కు అంటూ ప్రయాణికుల పాట్లు

బస్సుల్లేక ఇబ్బందులు

ఏలూరు రూరల్, మే 12: ఆర్టీసీ బస్సులు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సోమవారం ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఎన్నికలకు హాజరయ్యే ఉద్యోగులను తరలించేందుకు ఆర్టీసీ బస్సులన్ని తరలించడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. జిల్లాలో 315 బస్సులు ఉండగా, వీటిలో సగానికి పైగా 160 బస్సులను ఎన్నికల విధులకు తరలించడంతో బస్సులు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రెగ్యులర్ సర్వీస్ బస్సులు సగమే ఉన్నా వాటిని సకాలంలో తిప్పకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. సుదూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల అవస్థలు అన్నిఇన్నీ కావు. ఏలూరు కొత్తబస్టాండు, పాత బస్టాండులో గమ్యస్థానాలకు చేరుకునేందుకు ప్రయాణికులు గంటల తరబడి వేచి ఉన్నారు. దీనికితోడు ఎన్నికల్లో ఓటుహక్కు వినియోగించుకునేందుకు హైదరాబాద్, విశాఖపట్నం, ఇతర ప్రాంతాల నుంచి పెద్దఎత్తున తరలిరావడంతో ఆర్టీసీ బస్టాండ్ కిటకిటలాడింది. వీరంతా వారి గమ్యస్థానాలకు చేరుకునేందుకు బస్సులు లేకపోవడంతో ఇబ్బందులు పడ్డారు. ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించడంతో ఇదే అదునుగా భావించిన ప్రైవేట్ వాహనాల వారు అధిక ఛార్జీలు వసూలు చేశారు. ఆర్టీసీ అధికారుల తీరుపై ప్రయాణి కులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



భవిష్యత్‌కే ఓటు

• ఉపాధి.. అభివృద్ధి కావాలి • ఎన్నికలపై స్పష్టతతో ఉన్న యువత

భీమవరం రూరల్‌/తాడేపల్లిగూడెం రూరల్‌, మే 12: యువత భవితకు ఈ ఎన్నికలు కీలకంగా మారనున్నాయి. వైసీపీ ప్రభుత్వం హయాంలో యువత ఎక్కువ నష్టపోయారు. ఉద్యోగ అవకాశాలు క్షీణించాయి. ఉన్నత చదువులకు దూరం అయ్యారు. ఫీజు రియంబర్స్‌మెంట్‌ సకాలంలో అందక, ఏడాది పాటు పెండింగ్‌తో విద్యార్థులు అల్లాడారు. ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్‌లు లేవు, ప్రైవేటు ఉద్యోగాల కోసం ఇతర రాష్ట్రాలు, దేశాలకు వలస బాటపట్టారు. రాష్ట్ర రాజధానిలో ఉద్యోగం చేద్దామనుకుంటే రాజధాని లేకుండా పాలకులు ఐదేళ్లు గడిపేశారు. ఐదేళ్లుగా పూర్తి నైరాశ్యంలో ఉన్న యువత ఎన్నికలను తమ భవిష్యత్‌ మార్గంగా మలచుకోవాలనుకుంటున్నారు. ఓటు ఆయుధంతో వారి భవిష్యత్‌ను వారే తీర్చిదిద్దుతామంటున్నారు. కొత్తగా ఓటు హక్కు వచ్చిన యువతను పలకరిస్తే నెలకు 20 కేజీల బియ్యం ఇస్తామంటున్నారు కానీ 20 ఏళ్ల భవిష్యత్‌పై భరోసా ఇవ్వడం లేదన్నారు. మెరుగైన ఉన్నత విద్య, ఉద్యోగావకాశాలు కల్పించే పాలకులనే ఎన్నుకుంటామని స్పష్టం చేస్తున్నారు. కొత్తగా ఓటు హక్కు వచ్చిన యువకులు ఎక్కువ మంది అభివృద్ధి కావాలంటూ ఎన్నికల ప్రచారంలో కూటమి జెండాలు పట్టుకుని తిరగడం గమనార్హం. ఇప్పుడు వారి ఓటు అనే ఆయుధంతో అదే పంథా కొనసాగించే పనిలో పడ్డారు. ఉన్నత చదువుల సంబంధించి ఫీజు రియంబర్స్‌మెంట్‌కు ఐదేళ్లలో రూ.250 కోట్లు ఎగనామంతో వైసీపీ ప్రభుత్వం వేల మంది విద్యార్థులకు ఉన్నత చదువులను దూరం చేసింది. యువత మంచి భవిష్యత్‌కు ఓటేస్తామంటున్నారు.

ఐదేళ్లుగా అభివృద్ధి లేదు



రాష్ట్రం అభివృద్ధితోనే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఉంటాయి. ఐదేళ్లుగా అభివృద్ధి కుంటుబడింది. నిరుద్యోగులు పెరిగిపోయారు. ఉపాధి అవకాశాలు కల్పించాలి. అందుకే రాష్ట్ర అభివృద్ధి కోసం ఎదురు చూస్తున్నాం.

ఐ.రాము, వీరవాసరం మండలం

యువతకు ఉపాధి కల్పించాలి



ఉపాధి కల్పనపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి. ఐదేళ్లలో ఉన్న ఉపాధి అవకాశాలు వెనక్కి వెళ్లిపోయాయి. అందుకే యువత రాష్ట్రం అభివృద్ధి కోసం ఎదురు చూస్తున్నారు. అమరావతి అభివృద్ధి లేకపోవడం వలన ఉపాధి యువతకు కరువైంది.

బి.బాబ్జి, వీరవాసరం మండలం

మేం కోరుకునేది ఉద్యోగం



రాష్ట్ర అభివృద్ధి ముందుకు సాగాలి. అభివృద్ధి లేక నిరుద్యోగుల సంఖ్య పెరిగిపోతుంది. యువత కోరుకునేది ఉద్యోగాలు. రాష్ట్రంలోనే మంచి ఉద్యోగం చేయాలనుకుంటున్నాం. ఉపాధి లేక యువత చాలా ఇబ్బందిపడుతున్నారు.

పి.అరుణ్‌, భీమవరం మండలం

బీటెక్‌ చేస్తే.. రాష్ట్రం దాటాల్సిందే



నేను బీటెక్‌ పూర్తిచేశాను. మేం ఉద్యోగాల కోసం పరుగులు పెడుతున్నాం. రాష్ట్రంలో ఎలాంటి సాఫ్ట్‌వేర్‌ కంపెనీలు లేకపోవడంతో మా స్నేహితులంతా హైదరాబాద్‌, బెంగళూరు తదితర నగరాలకు పరుగులు పెట్టాల్సివస్తోంది.

కె.సిరి, తాడేపల్లిగూడెం

ఉద్యోగాల ఊసే లేదు



డిగ్రీ పూర్తి చేశాను. ప్రభుత్వోద్యోగాల ఊసేలేదు. ఏదో సచివాలయ ఉద్యోగాలు తీసేశాం అని చెప్పుకుంటున్న ప్రభుత్వ పెద్దలకు చిత్తశుద్ధి లేదు. మళ్లి జగన్‌ ప్రభుత్వం వస్తే మేం కూడా వలంటీర్‌ల పోస్టులకు దరఖాస్తు చేసుకోవాల్సిందే.

అయితం చంద్రశేఖర్‌, రావిపాడు

కనీసం అప్రంటిస్‌ కూడా లేదు



ఐటీఐ పూర్తి చేసి ఏడాదైంది. మాకు కనీసం అప్రంటీస్‌ అవకాశం కూడా లేక కూలి పనులు చేసుకోవాల్సి వస్తుంది. మా స్నేహితులంతా హైదరాబాద్‌ వెళ్లిపోయారు. జగన్‌ మళ్లి వస్తే నేను కూడా ఉన్న ఊరిని వదిలి బయటకు వెళ్లిపోవాల్సిన పరిస్థితి.

టి.మధుశ్రీ గణేష్‌, తాడేపల్లిగూడెం



ఆమె తీర్పు ఎటు..

• సాధికారత దిశగా మహిళలు • సూపర్‌ సిక్స్‌ కొడతామంటున్న నారీమణులు

భీమవరం టౌన్‌/పెంటపాడు, మే 12: ఎన్నికల్లో ఆమె ఓటు ఎటు.. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో మహిళల ఓట్లు అధికంగా ఉండడంతో అందరూ వారి పైనే దృష్టి సారించారు. ఇల్లు చక్కదిద్దాలన్నా.. సమాజ అభివృద్ధికి ఆమె పాత్ర కీలకం. ప్రస్తుత ఎన్నికల్లో అభ్యర్థుల విజయంలో కూడా ఆమే కీలకం. అంత ప్రాధాన్యం ఉన్న మహిళలకు పాలకులు ఒరగబెట్టిందేమిటి అన్ని ప్రశ్నిస్తున్నారు. ఐదేళ్ల నిరీక్షణ అనంతరం నిర్ణయాధికారం ఆమె చేతికి వచ్చింది. జిల్లా అంతా మహిళల్లో ఒకటే చర్చ మార్పు రావాలి, మార్పు కావాలి. అభివృద్ధి జరగాలి, ఆదాయం పెరగాలి, పిల్లల భవిష్యత్‌ బాగుపడాలి. అందరి మహిళల్లో ఇదే ఆలోచన. కుటుంబాన్ని నడిపే మహిళ నుంచి విద్యాబుద్ధులు నేర్పే ఉపాధ్యాయురాలు, సేవలందించే ఉద్యోగినీ ఇలా అందరూ మార్పు కోరుకొంటున్నారు. జిల్లాలో మొత్తం 7,51,313 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. వారి పాత్రే ఈ ఎన్నికలల్లో కీలకం కానుంది. అభివృద్ధిని కాంక్షిస్తున్న వారంతా మార్పు వైపే అడుగులు వేస్తున్నారు. సంక్షేమంతోపాటు అభివృద్ధిని ఆకాంక్షిస్తున్నారు. తెలుగుదేశం కూటమి మేనిఫెస్టోలో మహిళలకు ప్రాధాన్యం ఇచ్చింది. సంక్షేమ పథకాలతోపాటు అభివృద్ధిని ఆకాంక్షిస్తున్నారు. ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్‌ సిలిండర్లు, నెలకు రూ.1500 పారితోషికం వంటి పథకాలపై మహిళలు దృష్టి సారించారు. స్వయం ఉపాధి, డ్వాక్రా మహిళలకు రూ.10 లక్షల వరకు వడ్డీలేని రుణాలపై వారిలో ఆసక్తి నెలకొంది. ఈ దిశగా మహిళలు నిర్ణయాధికారం తీసుకోనున్నారు. ఎన్నికల్లో మహిళలు కూటమి వైపు అడుగు వేయనున్నారు.

సంక్షేమం, అభివృద్ధి జతగా ఉండాలి



రాష్ట్రంలో సంక్షేమం తోపాటు అభివృద్ధి ఉండాలి. నేడు ఈ రెండు కనిపించడం లేదు. ఈసారి రెండింటికి ప్రాధాన్యం ఇచ్చే పార్టీ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నాను. రానున్న రోజుల్లో యువతకు ఈ అభివృద్ధిఎంతో దోహదపడుతుంది.

యామిజాల ప్రశాంకిత, భీమవరం

గ్రామాభివృద్ధి ప్రధానం



గ్రామాలు అభివృద్ధి సాధిస్తేనే రాష్ట్ర పురోభివృద్ధి సాధ్యం. కాబట్టి మహిళా అభివృద్ధితోపాటు, సంక్షేమాన్ని జతగా అమలు చేయవలసి ఉంది. పాలకులు మహిళా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకోవాలి. రాష్ట్రం మరింత అభివృద్ధికి అవకాశం ఉంది.

వాడపల్లి సుజాత, పాలకోడేరు

మహిళాభ్యున్నతికి ప్రాధాన్యం ఇవ్వాలి



మహిళా అభ్యున్నతితోపాటు, రాష్ట్రాభివృద్ధికి ప్రాధాన్యం ఉండాలి. యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేవిధంగా ప్రభుత్వం కృషి చేయాలి. గ్రామీణ, పట్టణ మహిళలకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించాలి.

సాపాటి నాగమణి, భీమవరం

పెరిగిన ఖర్చులతో ఇబ్బందులు



ఇంటి ఖర్చుల విపరీతంగా పెరిగిపోయాయి. ఆదాయం మాత్రం అక్కడే ఉంది. ప్రజలకు నిత్యం అవసమయ్యే సరుకుల ఖర్చులు తగ్గాలి. ఇంటి ఆదాయం పెరగాలి. అటువంటి పరిపాలన సాగించిన వారికే ఈ సారి మా ఓటు వేస్తాం

వెలగల కాశీఅన్నపూర్ణ, పెంటపాడు

ఆదాయం సరిపోవడం లేదు



ఆదాయం సరిపోక ఇల్లు ఎలా గడుస్తుందని ఇబ్బంది పడుతున్నాం. ప్రతీ వస్తువు ధర రెండింతలు పెరిగింది. పేద, మధ్యతరగతి ప్రజలం చాలా ఇబ్బంది పడుతున్నాం. కుటుంబ ఆదాయం పెంచి ప్రజలకు అవసరమయ్యే ఖర్చులు తగ్గించాలి.

కర్రి రత్నకుమారి, పెంటపాడు

సమర్థ నాయకుడు రావాలి



రాష్ట్రాన్ని సమర్థవంతంగా పాలించే నాయకుడు కావాలి. అప్పుడే ప్రజలు బాగుంటారు. రాష్ట్రం కూడా అభివృద్ధి చెందుతుంది. ఐదేళ్లుగా నిత్యావసరాలు, పెట్రోల్‌, డీజిల్‌ ధరలు విపరీతంగా పెరిగాయి. మా కష్టాలు తీర్చే వారికే ఓటు వేస్తాం.

నల్లమిల్లి సూర్యప్రభ, పెంటపాడు

ఓటేస్తారా..

ఈ పత్రాలలో ఏదైనా తీసుకెళ్లండి



పోలింగ్‌ రోజు ప్రతి ఓటరు విధిగా వ్యక్తిగత గుర్తింపు కార్డు తీసుకువెళ్లాలి. లేకుంటే ఎన్నికల అధికారులు ఓటును తిరస్కరించే అవకాశం ఉంది. ఓటరు అందుబాటులో ఉన్న గుర్తింపు కార్డును తీసుకువెళితే కుదరదు. ఎన్నికల సంఘం 11 రకాల గుర్తింపు కార్డులు మాత్రమే ఎన్నికల అధికారులు పరిగణనలోకి తీసుకుంటారు. ఓటరు ఫోటో గుర్తింపు కార్డు, పాస్‌పోర్టు, డ్రైవింగ్‌ లైసెన్సు, సర్వీసు గుర్తింపుకార్డు (కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పీఎస్‌యూలు, పబ్లిక్‌ లిమిటెడ్‌ కంపెనీలు తమ ఉద్యోగులకు జారీ చేసినవి), పాస్‌బుక్‌ (ఫోటోతోపాటు బ్యాంక్‌, పోస్టాఫీస్‌ జారీ చేసినవి), పాన్‌కార్డు, ఆధార్‌కార్డు, స్మార్ట్‌కార్డు (కార్మిక మంత్రిత్వ శాఖ పథకంలో జారీచేసినవి), ఉపాధి జాబ్‌ కార్డు, ఆరోగ్యబీమా స్మార్ట్‌కార్డు, ఫోటో పింఛన్‌ పత్రం, అధికారిక గుర్తింపుకార్డు (ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు జారీ చేసినవి)

ఓటేస్తున్నారా..

ఈ జాగ్రత్తలు తీసుకోండి

ఓటు వేయడానికి పోలింగ్‌ కేంద్రం వద్ద లైన్‌లో నిలబడాలి. ఎన్నికల నిబంధనలు పాటించాలి. ఓటు సేటప్పుడు పోలింగ్‌ కేంద్రంలో వీడియో చిత్రీకరణ, ఫొటోలు తీయటం నిషేధం. ఇది రహస్య ఓటింగ్‌ విధానానికి విరుద్ధం. పోలింగ్‌ కేంద్రంలోకి అభ్యర్థితోపాటు గన్‌మెన్‌కు అనుమతి లేదు. గన్‌మెన్‌ తన ఆయుధాన్ని బయట పోలీసులకు అప్పగించి ఓటు వేసేందుకు వెళ్లవచ్చు. పోలింగ్‌ కేంద్రం వద్ద 144 సెక్షన్‌కు సంబంధించిన నిబంధనలు అందరూ పాటించాలి.

ఓటేశారా..

బీప్‌ శబ్దం గమనించండి

ఓటర్లు పోలింగ్‌బూత్‌లో ఈవీఎం బటన్‌ నొక్కి శబ్దం గమనించాలి. శబ్దం రాకుంటే ఓటు దుర్వినియోగమైనట్లు. ఓటర్లు ఈవీఎం శబ్దం గమనించాలి. అనుమానం ఉంటే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి.

పోలింగ్‌ బూత్‌లో ముగ్గురు అధికారులు ఉంటారు.

మొదటి అధికారి మన వివరాలను పరిశీలించి ఒక స్లిప్‌ ఇస్తారు.

రెండో వారు ఓటరు సంతకం తీసుకుంటారు.

మూడో వారు ఓటరు చేతి వేలికి ఇంక్‌ మార్కు వేస్తారు.

ఈ అధికారి వద్దే ఈవీఎం మాస్టర్‌ కంట్రోల్‌ యూనిట్‌ ఉంటుంది. అదినొక్కినప్పుడే ఈవీఎం ఏక్టివేట్‌ అవుతుంది. ఈవీఎంలో నచ్చిన అభ్యర్థికి ఓటు వేయాలి. బటన్‌ నొక్కినప్పుడు ఒక శబ్దం వస్తుంది. వెంటనే పక్కనే ఉన్న వీవీప్యాట్‌లో ఓటు వేసిన అభ్యర్థి పేరు, పార్టీ వివరాలు కనిపిస్తాయి. బటన్‌ నొక్కినప్పుడు శబ్దం రాకపోతే ఓటు పడలేదని అర్థం. మూడో అధికారి ఈవీఎం మోనిటర్‌ కంట్రోల్‌ యూనిట్‌ ఏక్టివేట్‌ చేయలేదని, వెంటనే ప్రశ్నించాలి. ఏమైనా తేడా గుర్తిస్తే మాక్‌పోల్‌ స్లిప్‌ ద్వారా ఫిర్యాదు నమోదు చేయాలి.

అభ్యర్థులు నచ్చలేదా..

నోటా ఉంది

ఎన్నికల్లో పోటీచేసిన అభ్యర్థులు ఎవరూ నచ్చకపోతే ఓటర్లు ఓటును మురగబెట్టుకోవాల్సిన పని లేదు. నోటాకు ఓటేయవచ్చు. ఈవీఎంలలో అభ్యర్థుల పేర్లు, ఎన్నికల గుర్తులు తరువాత చివరిలో నోటా ఉంటుంది. అభ్యర్థులను ఇష్టపడని వారు తన ఓటును నోటాకి నొక్కవచ్చు. దీంతో పోలింగ్‌శాతం కూడా పెరిగినట్లు ఉంటుందన్నది ఎన్నికల సంఘం అభిప్రాయం కూడా. చాలాచోట్ల గతంలో పోటీచేసిన స్వతంత్ర అభ్యర్థులకంటే నోటాకే ఎక్కువ ఓట్లు వచ్చాయి కూడా. అందుకే ఓటర్లకు ఓటుహక్కును సద్వినియోగం చేసుకునే విధంగా ఎన్నికల సంఘం నోటాను ప్రవేశపెట్టింది.

144 సెక్షన్‌..

భద్రతా చర్యలు గమనించాలి

ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు 144సెక్షన్‌ అమలు చేస్తారు. సీఆర్‌పీసీ 144 సెక్షన్‌ క్రింద ఎగ్జిక్యూటివ్‌ మెజిస్ట్రేట్‌కు విస్తృత అధికారాలు కల్పించారు. శాంతిభద్రతలను అదుపు చేసేందుకు ఈ సెక్షన్‌ అమలు చేస్తారు. పోలింగ్‌ కేంద్రాల 144 సెక్షన్‌ అమలులో ఉంటుంది. పోలింగ్‌ కేంద్రాలకు 100 మీటర్ల లోపు ఎవరూ ఉండకూడదు. ఓటు వేయడానికి వచ్చిన వారు మాత్రమే పోలింగ్‌ బూత్‌ వద్ద లైన్‌లో నిలబడాలి. గుంపుగా ఉండకూడదు. లైన్‌ వద్ద అభ్యర్థుల తరపువారు కాని, ఓటర్లు కానీ ఏవిధమైన ప్రచారం చేయడకూడదు. గుర్తులు చూపకూడదు.



భీమవరంలో పోలింగ్‌ సామగ్రితో సిబ్బంది





భీమవరం, ఏలూరులో పోలింగ్‌ సామగ్రి పంపిణీ కేంద్రాల నుంచి ఈవీఎం, వీవీ ప్యాట్‌లతో సిబ్బంది

నేడే పోలింగ్‌

ఉమ్మడి జిల్లాలో పోలింగ్‌ నిర్వహణకు అవసరమైన సామగ్రితో అధికారులు ఆదివారం సంబంధిత పోలింగ్‌ కేంద్రాలకు బయల్దేరారు. ఏలూరులో పోలింగ్‌ సామగ్రి పంపిణీ కేంద్రంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్‌ ప్రసన్న వెంకటేశ్‌, భీమవరంలో పశ్చిమ గోదావరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్‌ సుమిత్‌కుమార్‌ గాంధీ పలు సూచనలు ఇచ్చారు. సెక్టార్‌ వారీగా ఏర్పాటు చేసిన కౌంటర్ల వద్దకు వెళ్లి ఎన్నికల సామాగ్రి తీసుకునే విధానాన్ని, హెల్ప్‌డెస్క్‌ పనితీరును వారు పరిశీలించారు. పీవోలు, ఏపీవోలకు అందించిన శిక్షణా కార్యక్రమంలో పేర్కొన్న అంశాలును తు.చ తప్పకుండా పాటించాలని పోలింగ్‌ సిబ్బందికి కలెక్టర్‌ సూచించారు. **- భీమవరం టౌన్‌, ఏలూరు సిటీ**



ఏలూరులో పోలింగ్‌ సామగ్రితో సిబ్బంది



పశ్చిమలో పోలింగ్‌ కేంద్రాలకు వెళుతున్న సిబ్బంది



భీమవరంలో ట్రైనీ ఎస్పీలకు సూచనలిస్తున్న ఆర్డీవో



ఏలూరులో పోలింగ్‌ సామగ్రి పంపిణీ కేంద్రం





భీమవరం, ఏలూరు నుంచి సంబంధిత పోలింగ్‌ కేంద్రాలకు బస్సులు ఎక్కుతున్న సిబ్బంది



ఈవీఎంలు, వీవీప్యాట్‌లతో రడీగా ఉన్న సిబ్బంది



ఏలూరులో కూరలు లేక సిబ్బంది వదేసిన భోజనం ప్లేట్లు

పోలింగ్‌ ముందు రోజే కడుపు కాలింది

పోలింగ్‌ ముందురోజే సిబ్బంది కడుపు కాలింది. ఏలూరు కోటదిబ్బలో పోలింగ్‌ సామగ్రి పంపిణీ కేంద్రం వద్ద సిబ్బందికి ఏర్పాటు చేసిన భోజనంలో కూరలు లేకపోవడంతో సిబ్బంది భోజనం ప్లేట్లను వదిలేసి కాలే కడుపుతో పోలింగ్‌ కేంద్రాలకు బయలుదేరారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్‌ ప్రసన్న వెంకటేశ్‌ పరిశీలించినా చివరికి ఇదే పరిస్థితి. పశ్చిమగోదావరి జిల్లాలో సజావుగా భోజన ఏర్పాట్లు చేశారు. **- ఏలూరు టౌన్‌, సిటీ, భీమవరం టౌన్‌**



ఏలూరులో పోలింగ్‌ సామగ్రి పంపిణీ కేంద్రం వద్ద భోజనం



భీమవరంలో పోలింగ్‌ సిబ్బందికి భోజన ఏర్పాట్లు

నేడే పోల్ డే

ఎదురు చూసిన రోజు రానే వచ్చింది.. నెల రోజులుగా అభ్యర్థులు కంటిమీద కునుకు లేకుండా తిరిగారు.. ఇప్పుడు ఓటర్ల వంతు వచ్చింది.. బరిలో నిలిచిన అభ్యర్థుల్లో సమర్థుడిని ఎన్నుకునే తరుణం ఇదే..



ఎన్నికల బరిలో ఉన్నది వీరే

నరసాపురం పార్లమెంట్ - 21



భూపతిరాజు శ్రీనివాస వర్మ (బీజేపీ) | గూడూరి ఉమాబాల(వైసీపీ) | బ్రహ్మానందరావు నాయుడు (కాంగ్రెస్)

- సిర్రా రాజు - బీఎస్పీ
- ఓలేటి నాగేంద్ర కృష్ణ-జై భీమ్‌రావ్ భారత్ పార్టీ
- పూర్ణిమ గంజి - రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా
- లీలా రామనరేంద్ర మన్నె పిరమిడ్ పార్టీ అఫ్ ఇండియా
- అడబాల శివ - స్వతంత్ర
- అద్దేపల్లి వెంకట సుబ్బారావు - స్వతంత్ర
- ఆదినారాయణ దుప్పనపూడి - స్వతంత్ర
- ఆనంద్ చందులాల్ జాస్తి - స్వతంత్ర
- ఉందుర్తి ప్రసన్న కుమార్ - స్వతంత్ర
- కేత శ్రీను - స్వతంత్ర
- గేదెల లక్ష్మణరావు - స్వతంత్ర
- గొట్టుముక్కల శివాజీ - స్వతంత్ర
- నల్లి రాజేష్ - స్వతంత్ర
- బలగం నాయకర్ - స్వతంత్ర
- మేడపాటి వరహాలరెడ్డి -స్వతంత్ర
- .రామ దుర్గాప్రసాద్ తోలేటి - స్వతంత్ర
- రుక్మిణి - స్వతంత్ర
- శేఖర్‌బాబు అద్దంకి - స్వతంత్ర

మొత్తం ఓటర్లు : 14,72,923
పురుషులు : 7,21,,532
మహిళలు : 7,51,313



ఉండి - 13



కనుమూరు రఘురామకృష్ణరాజు (టీడీపీ) | పెన్మెత్స లక్ష్మీనరసింహరాజు (వైసీపీ) | వేగేశ్న గోపాలకృష్ణంరాజు (కాంగ్రెస్)

- మల్లిపూడి షర్మిల -బీఎస్పీ
- అల్లూరి సతీష్‌చంద్రకుమార్ - పిరమిడ్ పార్టీ
- కడియం సూరిబాబు- నేషనలిస్ట్ జనశక్తి
- ముదుండి రవివర్మ - అఖిల భారతీయ జనసంఘ్
- పెన్మెత్స శివరామరాజు- నీతి నిజాయితీ పార్టీ
- వేటుకూరి వెంకట శివరామరాజు- ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్
- కూనపరాజు వెంకటకృష్ణంరాజు- స్వతంత్ర
- దిడ్ల ప్రేమ్‌కుమార్- స్వతంత్ర
- గాజుల శివ - స్వతంత్ర
- దండు సతీష్‌రాజు- స్వతంత్ర

మొత్తం ఓటర్లు : 2,24,725
పురుషులు : 1,10,146
మహిళలు : 1,14,577

భీమవరం - 15



పులపర్తి రామాంజనేయులు (జనసేన) | గ్రంధి శ్రీనివాస్ (వైసీపీ) | అంకెం సీతారాం (కాంగ్రెస్)

- బుగ్గే రేచర్ల - బీఎస్పీ
- అల్లూరి శ్రీనివాసరాజు -పిరమిడ్ పార్టీ
- కడియం రామాంజనేయులు -జాతీయ జనసేన
- దండు శ్రీనివాసరాజు -ఆల్ ఇండియా పార్వర్డ్ బ్లాక్
- వడ్డి కాసులు -భారత చైతన్య యువజన పార్టీ
- రామాంజనేయులు - నవరంగ్ కాంగ్రెస్ పార్టీ
- బస్వానీపవన్ కుమార్ - జై బీమ్ రావ్ భారత్ పార్టీ
- ఏడుకొండలు - స్వతంత్ర
- గుగ్గిలపు రామకృష్ణ - స్వతంత్ర
- చమకూరి కుమారి - స్వతంత్ర
- మండవ నాగేశ్వరరావు -స్వతంత్ర
- మెహర్ మనోహర్ -స్వతంత్ర

మొత్తం ఓటర్లు : 2,53,116
పురుషులు : 1,22,790
మహిళలు : 1,30,275

పాలకొల్లు - 15



నిమ్మల రామానాయుడు (టీడీపీ) | గుడాల శ్రీహరి గోపాలరావు (వైసీపీ) | కొలుకులూరి అర్జునరావు (కాంగ్రెస్)

- ఏలియా కొల్లాబత్తుల - బీఎస్పీ
- పోలిశెట్టి శివకృష్ణ - పిరమిడ్ పార్టీ
- బెజవాడ తులసీరావు -జైభారత్ నేషనల్ పార్టీ
- అనంత నాగభూషణం -స్వతంత్ర
- .కోటికలపూడి ప్రదీప్ -స్వతంత్ర
- జల్లా వాసు-స్వతంత్ర
- తానేటి చిన్నఅబ్బులు - స్వతంత్ర
- తెన్నేటి ప్రసాద్ - స్వతంత్ర
- నల్లి రాజేష్ - స్వతంత్ర
- పాలపర్తి జాన్‌సన్ - స్వతంత్ర
- వసంతాల డీవీ సురేష్ -స్వతంత్ర
- సలాది శ్రీరామమూర్తి-స్వతంత్ర

మొత్తం ఓటర్లు : 1,95,057
పురుషులు : 95,742
మహిళలు : 99,309

నరసాపురం - 11



బొమ్మిడి నాయకర్ (జనసేన) | ముదునూరి ప్రసాదరాజు (వైసీపీ) | కానూరి యుబికె ప్రసాద్ (కాంగ్రెస్)

- బందెల రాజేంద్ర ప్రసాద్ - బీఎస్పీ
- ఆకుల వెంకటస్వామి - భారత్ చైతన్య యువజన పార్టీ
- కొల్లి నాయకర్ - నవరంగ్ కాంగ్రెస్
- పాలెపు నాయకర్ - జాతీయ జనసేన పార్టీ
- పోతురాజు యాకోబు - జైభీమ్‌రావు భారత్ పార్టీ
- బుర్రా రామకృష్ణ - పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా
- కంచర్ల వెంకట రమేష్ - స్వతంత్ర
- గాది రవి - స్వతంత్ర

మొత్తం ఓటర్లు : 1,70,448
పురుషులు : 84,667
మహిళలు : 85,781

ఆచంట - 9



పితాని సత్యనారాయణ (టీడీపీ) | చెరుకువాడ శ్రీరంగనాథరాజు (వైసీపీ) | నెక్కంటి సత్యనారాయణ (కాంగ్రెస్)

- అలూరి చిన్నారావు - బీఎస్పీ
- కాకి శ్యాం కుమార్ - - జై బీమ్ రావ్ భారత్ పార్టీ
- వెలగల శ్రీనివాసరెడ్డి - జై బీమ్ రావ్ భారత్ పార్టీ
- రామోజు పూర్ణ చంద్రశేఖర్ - స్వతంత్ర
- సికిలే రత్నంరాజు - స్వతంత్ర
- అల్లాడి సూర్యభాస్కరరావు - జాతీయ చేతివృత్తుల

మొత్తం ఓటర్లు : 1.80, 017
పురుషులు : 88, 881
మహిళలు : 91,132

తాడేపల్లిగూడెం - 13



బొలిశెట్టి శ్రీనివాస్ (జనసేన) | కొట్టు సత్యనారాయణ (వైసీపీ) | మార్నిడి శేఖర్ (కాంగ్రెస్)

- పీఎస్ఆర్ కృష్ణ - జైభారత్ నేషనల్ పార్టీ
- బూసనబోయిన ఆంజనేయులు -జాతీయ జనసేన పార్టీ
- బొలిశెట్టి శ్రీనివాసరావు- నవరంగ కాంగ్రెస్ పార్టీ
- మరపట్ల రాజు - రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా
- మేకా వెంకటేశ్వరరావు- పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా
- ఉంగరాల పద్మ - స్వతంత్ర
- నడపన అచ్యుత కుమార్- స్వతంత్ర
- బొలిశెట్టి రాజేష్ - స్వతంత్ర
- లంకా ప్రసాద్ - స్వతంత్ర
- సిరివరపు సింహాచలం - స్వతంత్ర

మొత్తం ఓటర్లు : 2,14,985
పురుషులు : 1,04,871
మహిళలు : 1,10,104

తణుకు - 13



ఆరిమిల్లి రాధాకృష్ణ (టీడీపీ) | కారుమూరి నాగేశ్వరరావు (వైసీపీ) | కడలి రామారావు (కాంగ్రెసు)

- ఆకుమర్తి ధనుంజయ - బీఎస్పీ
- మామిడిశెట్టి మోహన్ - స్వతంత్ర
- కోడూరి మోహర్ చైతన్య - స్వతంత్ర
- రాపేటి రమణబాబు- స్వతంత్ర
- సాకా సురేష్ - జైభీమ్ రావ్ పార్టీ
- చిట్టూరి సత్యనారాయణ - స్వతంత్ర
- రామచంద్రరావు కుసంపూడి - స్వతంత్ర
- మురళీకృష్ణ సజ్జా - స్వతంత్ర
- కుమారి పుప్పాల - స్వతంత్ర
- కరుటూరి సుబ్బారావు - స్వతంత్ర

మొత్తం ఓటర్లు : 2,34,575
పురుషులు : 1,14,435
మహిళలు : 1,20,135

ఏలూరు పార్లమెంట్ - 13



పుట్టా మహేష్ కుమార్ (టీడీపీ)

- నిట్టా అఖిల్ ధరణీపాల్ - బీఎస్పీ
- అజయ్‌బాబు బోడా - నవరంగ్ కాంగ్రెస్ పార్టీ
- గొడుగుపాటి వీరరాఘవులు- పిరమిడ్ పార్టీ
- బైరబోయిన మాల్యాద్రి-భారత చైతన్య యువజన పార్టీ
- మెండెం సంతోష్ కుమార్ -లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ
- రాజేశ్వరరావు కొంద్రు- భారతీయ జవాన్ కిసాన్ పార్టీ
- రుద్రపాక రత్నరావు - ఆంధ్రరాష్ట్ర ప్రజాసమితి
- అగస్టీన్ కొమ్మిన - స్వతంత్ర
- జీవదేవదయాకర్ కండవల్లి -స్వతంత్ర
- బొకినాల కోటేశ్వరరావు - స్వతంత్ర




కారుమూరి సునీల్ కుమార్ (వైసీపీ) | కావూరి లావణ్య (కాంగ్రెస్)



ఏలూరు - 13

- రతన్‌కాంత్ అందుగుల - బీఎస్పీ
- అల్లూరి సత్యనారాయణరాజు - పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా
- జోషిల ములగాల - జైభారత్ నేషనల్ పార్టీ
- మత్తే బాబి - రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా
- షేక్ హుస్సేన్ - రిఫార్మ్స్ పార్టీ ఆఫ్ ఇండియా
- జిల్లెలమూడి మహేశ్వరరావు - స్వతంత్ర
- తులసీరాం పోలిశెట్టి - స్వతంత్ర
- నల్లమెల్లి ప్రసన్నకుమార్ - స్వతంత్ర
- పిట్టా ధనుంజయకుమార్ - స్వతంత్ర
- మచ్చా పెదముసలనాయుడు - స్వతంత్ర
- రాజనాల శ్రీనివాసరావు - స్వతంత్ర



బడేటి రాధాకృష్ణయ్య (టీడీపీ)

మొత్తం ఓటర్లు :2,35,345
పురుషులు : 1,12,426
మహిళలు : 1,22,872
పోలింగ్ కేంద్రాలు : 213



బండి వెంకటేశ్వరరావు (సీపీఐ) | ఆళ్ళ కాళీకృష్ణ శ్రీనివాస్ (వైసీపీ)

ఉంగుటూరు - 12

- బుంగా ఏసు -బీఎస్పీ
- .పెద్దపూడి ధర్మరాజు -జాతీయ జనసేన పార్టీ
- పెరుమాళ్ల మురళీకృష్ణ - పిరమిడ్ పార్టీ
- .పొట్ల ధర్మరాజు -నవరంగ్ కాంగ్రెస్ పార్టీ
- నల్లమిల్లి శంకరరావు - స్వతంత్ర
- .నేకూరి ఆశీర్వాదం - స్వతంత్ర
- పుట్టా కుమార్ - స్వతంత్ర
- .పుప్పాల శ్రీనివాసరావు- స్వతంత్ర
- .బాతు నాగేశ్వరరావు - స్వతంత్ర



పత్సమట్ల ధర్మరాజు (జనసేన) | పుప్పాల శ్రీనివాస రావు (వైసీపీ)

మొత్తం ఓటర్లు : 2,06,437
పురుషులు : 1,01,545
మహిళలు : 1,04,886



పాతపాటి హరి కుమారరాజు (కాంగ్రెస్)

దెందులూరు - 15

- నేతల రమేష్‌బాబు - బీఎస్పీ
- చిలుకూరి ప్రభాకరరావు - జాతీయ జనసేన పార్టీ
- .ఆముదాలపల్లి ప్రసాద్ - పిరమిడ్ పార్టీ
- ఎ.అశోక్‌చౌదరి -స్వతంత్ర
- అలగా రవికుమార్ - స్వతంత్ర
- .కొనకళ్ళ శ్రీనివాసరావు - స్వతంత్ర
- చెరుకూరి శ్రీరామమూర్తి - స్వతంత్ర
- శివరామ వరప్రసాద్ పెరిశెట్టి - స్వతంత్ర
- నూతి నాగరాజు - స్వతంత్ర
- నూతి రవీంద్ర - స్వతంత్ర
- పచ్చిగోళ్ళ జాన్ ధర్మరాజు- స్వతంత్ర
- పల్లి రమేష్ - స్వతంత్ర



చింతమనేని ప్రభాకర్ (టీడీపీ) | కొఠారు అబ్బయ్య చౌదరి (వైసీపీ)

మొత్తం ఓటర్లు : 2,24,013
పురుషులు : 1,08,915
మహిళలు : 1,15,089
పోలింగ్ కేంద్రాలు : 239



ఆలపాటి నరసింహమూర్తి కాంగ్రెస్

పోలవరం - 12

- మడకం వెంకటేశ్వరావు - గోండ్వాన దండకారణ్య పార్టీ
- సరియం రామ్మోహన్ - సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ
- మొడియం శ్రీనివాసరావు - భారత ఆదివాసీ పార్టీ
- మడకం వెంకటేశ్వరావు -బహుజన సమాజ పార్టీ
- మంగమ్మ - యువతరం పార్టీ
- సరియం సూరమ్మ –స్వతంత్ర
- బాడిస బుజ్జిదొర –స్వతంత్ర
- కాక కృష్ణ –స్వతంత్ర
- మొడియం సూర్యచంద్రరావు -స్వతంత్ర



చిర్రి బాలరాజు (జనసేన) | తెల్లం రాజ్యలక్ష్మీ (వైసీపీ)

మొత్తం ఓటర్లు : 2,53,981
పురుషులు : 1,23,760
మహిళలు : 1,31,212
పోలింగ్ కేంద్రాలు : 284



దువ్వెల సృజన (కాంగ్రెస్)


చింతలపూడి - 8

- లక్కపాం వెంకట చైతన్య బీఎస్పీ
- మొవ్వల ఎస్తేరు రాణి స్వతంత్ర
- కలపాల ప్రసాద్ స్వతంత్ర
- తొర్లపాటి శ్రీనివాసరావు స్వతంత్ర
- పచ్చిగుళ్ళ జాన్‌ధర్మరాజు స్వతంత్ర



సొంగా రోషన్ కుమార్ (టీడీపీ) | కంభం విజయ్ రాజు (వైసీపీ)

మొత్తం ఓటర్లు : 2,73,069
పురుషులు : 1,34,295
మహిళలు : 1,38,733
పోలింగ్ కేంద్రాలు : 273



ఉన్నమట్ల ఎలీజా (కాంగ్రెస్)

నిడదవోలు - 12

- గుమ్మాపు చిత్రసేను - బీఎస్పీ
- కస్తూరి సత్యప్రసాద్ - ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్
- కొట్టియడ దుర్గ - జాతీయ జనసేన
- కంచర్ల దుర్గేష్ - నవరంగ్ కాంగ్రెస్
- పులమల వీరభద్రం - జైభారత్ నేషనల్ పార్టీ
- ముక్కామలవరప్రసాద్ - పిరమిడ్ పార్టీ
- అరిగెల సత్యవరప్రసాద్ - స్వతంత్ర
- వెంకటేశ్వరనాయుడు - స్వతంత్ర
- శ్రీనివాసనాయుడు గిద్దా - స్వతంత్ర



కందుల దుర్గేష్ (జనసేన) | జి.శ్రీనివాస నాయుడు (వైసీపీ)

మొత్తం ఓటర్లు : 2,13,396
పురుషులు : 1,04,235
మహిళలు : 1,09,157



పెద్దిరెడ్డి సుబ్బారావు (కాంగ్రెస్)

కొవ్వూరు - 11

- బొంతా శ్యాం రవిప్రకాష్ -లిబరేషన్ కాంగ్రెస్
- ముప్పిడి శేఖర్‌బాబు -నవరంగ కాంగ్రెస్
- శేఖర్‌బాబు కొయ్యా -రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్(సెక్యులర్)
- ఊబా శ్రీకాంత్- స్వతంత్ర
- ఆరుగొలను కమల - స్వతంత్ర
- .కొక్కిరిపాటి చినబాబు - స్వతంత్ర
- సుజయ్ ప్రవీణ్‌కుమార్ - స్వతంత్ర
- బొంతా కిషోర్ -స్వతంత్ర



ముప్పిడి వెంకటేశ్వర రావు (టీడీపీ) | తలారి వెంకట్రావు (వైసీపీ)

మొత్తం ఓటర్లు : 1,83, 405
పురుషులు : 89,442
మహిళలు : 93,958



అరిగెల అరుణ కుమారి (కాంగ్రెస్)

గోపాలపురం - 10

- సిర్రా భరత్ - బీఎస్పీ
- పెనుమాక వెంకటరత్నం - జాతీయ జనసేన
- బాతుల వేణు - ఆల్ ఇండియా పార్వర్డ్ బ్లాక్
- ములగాల శ్రీనివాసరావు - జై భారత్ నేషనల్ పార్టీ
- దొడ్డిగర్ల నాగార్జున - స్వతంత్ర
- ముక్కవల్లి వెంకటరమణ - స్వతంత్ర
- రాపాక హరీష్ - స్వతంత్ర



మద్దిపాటి వెంకట్రాజు (టీడీపీ) | తానేటి వనిత (వైసీపీ)

మొత్తం ఓటర్లు : 2,42,763
పురుషులు : 1,18,965
మహిళలు : 1,23,793

మార్టిన్ లూథర్ (కాంగ్రెస్)



పోలింగ్ బూత్‌లోకి పోలీసులైనా నో ఎంట్రీ..



సార్వత్రిక ఎన్నికలతో పాటు ఏ ఎన్నికలైన ప్రశాంతంగా జరగాలంటే పోలీసులదే ప్రధాన భూమిక. అభ్యర్థుల ప్రచారాలు, సభలు, ర్యాలీలకు వారి అనుమతులు తప్పనిసరి. పోలింగ్ రోజు ఓటర్లు ఓటు హక్కు ప్రశాంతంగా వినియోగించుకునేలా బందోబస్తు నిర్వహిస్తారు. అయితే పోలింగ్ కేంద్రలోకి వెళ్లేందుకు వారికి అనుమతి లేదు. పోలింగ్ జరుగుతున్న సమయంలో ఎలాంటి సమస్య వచ్చినా సాధ్యమైనంత వరకు కేంద్రంలోని ఎన్నికల అధికారి సిబ్బందితో ఆయా సమస్యలు పరిష్కరించుకుంటారు. శాంతిభద్రత సమస్య తలెత్తినప్పుడు ఎన్నికల అధికారి పిలిస్తే తప్ప ప్రత్యేక కారణం లేకుండా పోలీసులు పోలింగ్ బూత్‌లలోకి వెళ్లడానికి అనుమతిలేదు. పోటీ చేసే అభ్యర్థి అయినా, ఇంకా ముఖ్యమైన వ్యక్తి ఓటు వేసేందుకు వచ్చినా వారి భద్రత సిబ్బంది మాత్రం పోలింగ్ కేంద్రం బయటే ఆగాలి. ఎన్నికల విధుల్లో సిబ్బందికి కలిగించే ఏ పని కూడా ముఖ్యమంత్రి కానీ మంత్రులు కానీ వారి అనుచరులు కానీ చేయకూడదు. పోటీలో ఉన్న అభ్యర్థి జెడ్ ప్లస్ కేటగిరి రక్షణ ఉన్న వారి వెంట వచ్చే సిబ్బందిని పోలింగ్ కేంద్రంలోకి అనుమతించరు. మఫ్టీలో ఉన్న భద్రత సిబ్బంది ఒకరికి మాత్రమే అనుమతి ఉంటుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల క్యాబినెట్ మంత్రులు, ఉప ముఖ్యమంత్రులకు భద్రతా సిబ్బంది ఉంటారు. వారు కూడా పోలీంగ్ కేంద్రంలోపలకి వెళ్లకూడదు. పదవులు ఉన్న వారు పోలింగ్ కేంద్రంలో ఓటర్లను ప్రభావితం చేసేలా ప్రవర్తించరాదు. ఎలాంటి మాటలు, సైగలు చేసిన నేరంగా పరిగణిస్తారు. ఎన్నికల సంఘం అనుమతి పత్రం ఉంటేనే కేంద్రంలోకి అనుమతించాలి.

– గణపవరం



నారాయణపురం హైస్కూలులో ఏర్పాటు చేసిన పోలింగ్ సామగ్రి పంపిణీ కేంద్రం



వట్లూరు రెడ్డి మహిళా కళాశాలలో ఎన్నికల సిబ్బంది



కోటదిబ్బ జూనియర్ కళాశాలలో భోజనాల ఏర్పాట్లు



ఎన్నికల సామగ్రి పంపిణీ ప్రక్రియను పరిశీలిస్తున్న దెందులూరు ఎన్నికల అధికారిణి లావణ్యవేణి



ఎన్నికల సామగ్రిని తీసుకువెళ్తున్న సిబ్బంది



ఎన్నికల సామగ్రి తీసుకు వెళుతున్న సిబ్బంది



ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రంలో ఉద్యోగులు

పోలింగ్‌కు సర్వం సిద్ధం

పెదవేగి/చింతలపూడి/జీలుగుమిల్లి మే 12 : సిబ్బంది తమకు ఇచ్చిన పోలింగ్ సామగ్రి సక్రమంగా ఉన్నదీ, లేనిదీ చెక్ లిస్టుతో సరిచూసుకోవాలని ఆర్వో బి.లావణ్యవేణి అన్నారు. వట్లూరులోని సీఆర్ఆర్ మహిళా కళాశాల ప్రాంగణంలో ఎన్నికల సామగ్రిని సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించిన లావణ్యవేణి మాట్లాడుతూ సామగ్రి తీసుకున్న సిబ్బంది తమకు కేటాయించిన బస్సులలో పోలింగ్ కేంద్రాలకి వెళ్లాలని సూచించారు. పోలింగ్ స్టేషన్‌లో రాత్రికి బస చేసి, సోమవారం ఉదయం ఆరు గంటలకు ఎన్నికల ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. అనంతరం ఏడు గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభించాలని ఆమె సూచించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల దగ్గర పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని, ఓటర్లు ఎటువంటి భయాందోళనలకు గురికాకుండా ఓటింగ్‌లో పాల్గొనవచ్చని లావణ్యవేణి తెలిపారు. చింతలపూడి మార్కెట్ యార్డు నుంచి పోలింగ్ సామగ్రితో ఆయా కేంద్రాలకు 59 బస్సులలో సిబ్బందిని తరలించినట్లు రిటర్నింగ్ అధికారి కె.అద్దయ్య తెలిపారు. నియోజకవర్గంలో 273 పోలింగ్ కేంద్రాల్లో 172 సమస్యాత్మక గ్రామాలు ఉన్నాయని, వీటిలో భద్రతా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఎన్నికల పోలింగ్ బూత్‌ల్లో సెల్‌ఫోన్‌లు అనుమతించరని తెలిపారు. ఎన్నికలు సక్రమంగా జరిగేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్లు జీలుగుమిల్లి తహసీల్దారు ఆర్.వెంకటేశ్వరావు తెలిపారు. మండలంలో మొత్తం 25,623 ఓటర్లు 32 బూత్‌లలో ఓటుహక్కు వినియోగించుకుంటారన్నారు. వీరిలో పురుషులు 12256, మహిళలు 13366 మంది ఉన్నారు. 250 మంది సిబ్బంది ఆయా బూత్‌ల వద్ద ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అంకన్నగూడెం, జీలుగుమిల్లి, కామయ్యపాలెం, ములగలంపల్లి పోలింగ్ బూత్‌ల వద్ద సీఎస్ఎఫ్ బృందం నిఘా ఉంచారు.

కాకివిసునూరు కేంద్రానికి బోటులో వెళ్లాల్సిందే

బుట్టాయగూడెం మే 12: ఎన్నికల సామగ్రిని సిబ్బందికి అందజేశామని పోలవరం అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, ఎం.సూర్యతేజ తెలిపారు. ఐటీడీఏ కార్యాలయం వైటీసీ వద్ద డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద జరుగుతున్న ఎన్నికల సామగ్రి పంపిణీ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగటానికి అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. సమస్యాత్మక కేంద్రాలకు అదనపు బలగాలతో సామగ్రిని, సిబ్బందిని తరలించామన్నారు. కాకివిసునూరు పోలింగ్ కేంద్రం గోదావరికి అవతలి వైపున ఉండడంతో బోటు ద్వారా సామగ్రిని, సిబ్బందిని తరలించామన్నారు. కేఆర్ పురానికి పోలింగ్ కేంద్రం 100 కిలో మీటర్ల దూరంలో ఉండటంతో మొదటిగా పోలింగ్ సామగ్రిని, సిబ్బందిని అక్కడికే పంపించామన్నారు. కొయిదా నుంచి బోటులో గంటపాటు ప్రయాణించి కాకివిసునూరు కేంద్రానికి చేరుకోవాలని తెలిపారు. అక్కడ మెషన్లలో ఎటువంటి ఇబ్బంది వచ్చినా సరిచేయడానికి, సమాచారం తెలుసుకోడానికి శాటిలైట్ ఫోన్, వీడియో రికార్డింగ్‌ను, సోలార్ విద్యుత్ సదుపాయాలను ఏర్పాటు చేశామని తెలిపారు. తిరుగు ప్రయాణంలో త్వరగా గమ్యానికి చేరుకోడానికి ప్రత్యేక వాహనాన్ని ఏర్పాటు చేసినట్లు ఆర్వో తెలిపారు. ఈ పోలింగ్ కేంద్రం పరిధిలో 478 ఓట్లు ఉన్నాయన్నారు. అందరూ ఓట్లు వేయడానికి రెండు బోట్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలింగ్ పూర్తయిన తర్వాత ఏలూరు జిల్లా కేంద్రంలోని వట్లూరు వద్ద ఉన్న సీఆర్ఆర్ ఇంజనీరింగ్ కాలేజిలో ఏర్పాటు చేసిన బ్లాక్‌లకు సామగ్రిని సిబ్బంది తరలించవలసి ఉంటుందన్నారు.



పంపిణీ పై ఆరా తీస్తున్న డాక్టర్ కృష్ణకాంత్ పాఠక్, ఖాజావలి, నిడమర్రు సీఐ సుభాష్



జీలుగుమిల్లి జెడ్పీ హైస్కూల్‌లో వేసిన టెంట్లు, బారికేడ్లు



సిబ్బందికి పోలింగ్ సామగ్రి అందజేస్తున్న ఎన్నికల అధికారులు



ఎన్నికల సామగ్రితో కేంద్రాలకు బయల్దేరుతున్న సిబ్బంది

శ్రీరాట్నాలమ్మవారికి ప్రత్యేకపూజలు



పెదవేగి, మే 12: రాట్నాలకుంట శ్రీరాట్నాలమ్మవారికి ఆదివారం విశేష పూజలు నిర్వహించారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని, పూజలు జరిపారు. అమ్మవారికి ఎంతో ప్రీతిపాత్రమైన పాలపొంగలిని నైవేద్యంగా సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ అర్చకులు పూజలు నిర్వహించారు. భక్తులు ఇబ్బందులు పడకుండా ఏర్పాట్లు చేశామని ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.సతీష్‌కుమార్ తెలిపారు.

నేత్రపర్వంగా...శివకల్యాణం

ద్వారకాతిరుమల, మే 12: క్షేత్రపాలకునిగా విరాజిల్లుతోన్న శివదేవుని ఆలయంలో స్వామివారి కల్యాణం ఆదివారం నేత్రపర్వంగా జరిగింది. ఆరుద్ర నక్షత్రం పురస్కరించుకుని లోక కల్యాణార్థం కల్యాణం చేశారు. శ్రీవారి ప్రధాన ఆలయానికి దత్తత దేవాలయమైన ఈ ఆలయ ముఖ మండపంలో ఏర్పాటు చేసిన వేదికపై గంగా, పార్వతీ సమేత శివయ్య కల్యాణ మూర్తులను ఉంచి అర్చకులు ప్రత్యేక అలంకారాలు చేశారు. శుభముహూర్త సమయంలో నూతన వధూవరుల శిరస్సులపై జీలకర్ర బెల్లం ధరింపచేసి మాంగల్య ధారణ, తలంబ్రాలు మేళతాళాల నడుమ ఘనంగా కల్యాణం నిర్వహించారు.

చెక్‌పోస్టు రికార్డుల పరిశీలన



కామవరపుకోట, మే 12. కొత్తూరులోని చెక్‌పోస్టును జంగారెడ్డిగూడెం సీఐ పి.రాజేష్ ఆదివారం తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్నికల చెక్‌పోస్టు అధికారి ఎండీ మొహిద్దీన్, పోలీసులు వీరాస్వామి, రామకృష్ణ, కె.రమేష్, సూర్యారావు తదితరులు ఉన్నారు.

వాహనాల తనిఖీలు



ఏలూరు క్రైం, మే 12 : రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్పీ దాసరి మేరీ ప్రశాంతి ఆదేశాల మేరకు వాహనాలను విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. శనివారం అర్ధరాత్రి నుంచి ఆదివారం తెల్లజాము వరకూ జిల్లాలోని అన్ని ప్రధాన ప్రాంతాల్లోనూ జాతీయ, రాష్ట్రీయ రహదారులపై తనిఖీలు నిర్వహించారు. పాలవాహనాలు, కోళ్ళ రవాణా చేసే వాహనాలను కూడా క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. సారా, నగదు, మద్యం, గంజాయి రవాణా జరుగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టారు. అంతేకాకుండా వివిధ నగరాలు, పట్టణాలు, వివిధ ప్రాంతాల్లో ఏటీఎంలు, మసీదులను గస్తీ పోలీసులు పరిశీలన చేశారు. లాడ్జీలు, రైల్వే స్టేషన్లు, బస్టాండ్లలోని అనుమానాస్పద వ్యక్తులను పరిశీలించారు. లాడ్జీల్లో బస చేసిన వారి గుర్తింపు కార్డులను పరిశీలించి వారు ఎందు నిమిత్తం లాడ్జీలో బస చేశారో అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో నేరాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టారు. గ్రామీణ ప్రాంతాల్లో రాత్రివేళ సాయుధ బలగాలతో ఫ్లాగ్‌మార్చ్‌ని నిర్వహించారు.

డబ్బులు అడిగాననడం అవాస్తవం

చింతలపూడి, మే 12: కాంట్రాక్టర్ల నుంచి డబ్బులు అడిగానని వైసీపీ అభ్యర్థి కంభం విజయ్‌రాజు అనడం సరికాదని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉన్నమట్ల ఎలీజ అన్నారు. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించపోతే పనులు చేయడానికి ఎవరు ముందుకు వస్తారని ప్రశ్నించారు. ఓటమి భయంతో వైసీపీ అభ్యర్థి తనపై ఇటువంటి ఆరోపణలు చేయడం మంచిది కాదన్నారు.

పోలింగ్ స్టేషన్ల వద్ద ఏర్పాట్లు పూర్తి

పోలవరం, మే 12 : మండలంలో 40 పోలింగ్ స్టేషన్ల వద్ద ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆదివారం రెవెన్యూ అధికారులు తెలిపారు. గూటాల, కొత్త పట్టిసీమ, పట్టిసీమ, పోలవరం, చేగొండపల్లి, వింజరం, ఇటుకలకోట, ఎల్లండిపేట పోలింగ్ కేంద్రాలలో విద్యుత్ దీపాలు, ఫ్యాన్లు, మంచినీటి సదుపాయం ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాలకు వంద మీటర్ల దూరంలో హద్దులు ఏర్పాటు చేశారు.

సిద్ధమైన పోలింగ్ కేంద్రాలు

లింగపాలెం, మే 12: మండలంలో పోలింగ్ కేంద్రాలు ఓటర్ల కోసం సిద్ధం అయ్యాయి. పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లను సంబంధిత అధికారులు పరిశీలించారు. ఈవీఎంలు, వీవీ ప్యాట్‌లను సిబ్బంది సిద్ధం చేశారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటు వేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.

ఈదురుగాలులు చిరుజల్లులు

పోలవరం, మే 12 : మండలంలో ఆదివారం మధ్యాహ్నం నుంచి వాతావరణం మేఘావృతమై ఈదురు గాలులు వీచాయి. కొద్దిపాటి చిరుజల్లులు కురిశాయి. అప్పటి వరకు ఎండ తీవ్రతతో అల్లాడిన ప్రజలు సేదతీరారు. ఈదురు గాలులకు విద్యుత్ సరఫరా నిలిపివేశారు.

బస్సులు లేక పాట్లు

పోలవరం, మే 12 : ఎన్నికల విధుల నిమిత్తం ఆర్టీసీ బస్సులను తరలించడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఓటు వేసేందుకు ఇతర ప్రాంతాలకు వెళ్ళవలసిన వారు, వైద్యం కోసం, ఇతర కార్యకలాపాల కోసం బస్ షెల్టర్ వద్ద పడిగాపులు పడ్డారు. ఎంతకీ బస్సులు రాకపోవడంతో ప్రైవేటు వాహనాలలో అధిక చార్జీలు చెల్లించి గమ్యస్థానాలకు చేరుకున్నారు. జంగారెడ్డిగూడెం, నిడదవోలు, కొవ్వూరు పట్టణాల నుంచి నిత్యం రాకపోకలు సాగించే ఆర్టీసీ బస్సులు ఎన్నికల విధులకు కేటాయించడంతో ప్రయాణికులకు తిప్పలు తప్పలేదు.

పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది

ఉంగుటూరు/కామవరపుకోట, మే 12 : నియోజకవర్గంలోని 214 పోలింగ్ కేంద్రాలకు సుమారు రెండు వేల మంది సిబ్బంది బస్సులలో సెక్టార్ అధికారుల, రూట్ ఆఫీసర్ల పర్యవేక్షణలో ఆయా పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. పోలింగ్ మెటీరియల్ పంపిణీలో నిడమర్రు సీఐ మోగంటి వెంకట సుభాష్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ భాను శ్రీ ప్రత్యూష, రిటర్నింగ్ అధికారి ఖాజావలి పర్యవేక్షించారు. అయితే ఒక్కసారిగా వాతావరణం మారి గాలి దుమారం రావడంతో నారాయణపురం హైస్కూలు ప్రాంగణంలో టెంట్‌లు ఎగిరి పోయాయి.



తడికలపూడి పోలింగ్ కేంద్రానికి చేరుకున్న ఎన్నికల సిబ్బంది

కామవరపుకోట మండలంలోని 49 పోలింగ్ కేంద్రాలకు ఆదివారం సాయంత్రానికి ఉద్యోగులు చేరుకుని పోలింగ్ నిర్వాహణ ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. మండలంలో ఓటర్లు 51, 516 మంది ఉన్నారు. వారిలో మహిళలు 25,970, పురుషులు 25,183 మంది ఉండగా ట్రాన్స్‌జెండర్స్ ముగ్గురు ఉన్నట్లు అధికారులు తెలిపారు. కాగా, కామవరపుకోటలో 13 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఈఓ పి.శ్రీనివాసరావు తెలిపారు. మంకినపల్లిలో 178 పోలింగ్ కేంద్రం, సవతపాకల వద్ద గల సాతశాల వద్ద 179, 180, 181, పంచాయితీ కార్యాలయం వద్ద 182, 183, జెడ్పీ హైస్కూల్ వద్ద 184, 185, 188, 189, కొత్తూరులో 186,187, యానాది కాలనీలో 190 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

నోట్ల గోల

పెదవేగి, మే 12 : ఓటు నోటు పంపిణీ సోమవారం కూడా బాహటంగానే జరిగింది. ఓటర్ల ఇంటికి వెళ్ళి మీ ఓటు మా పార్టీ అభ్యర్థికే వేయండి అంటూ భరోసా తీసుకుంటూ నోట్లను పంపిణీ చేశారు. రెండు ప్రధాన పార్టీల అభ్యర్థులు రూ.1,500ల చొప్పున ఇస్తున్నారు. కొంతమంది ఓటుకు నోటు తీసుకోమని, చెప్తుండగా, మరికొందరు మాత్రం మనం తీసుకోకపోతే నాయకులు వారి జేబులో వేసుకుంటారు అదేదో మనమే తీసుకుందాం అంటూ నోట్లను తీసుకుంటున్నారు. కొన్ని గ్రామాల్లో మందు, విందు భోజనాలతో ఓటర్లను ప్రలోభ పెడుతున్నారు. అయితే ఓటర్లు ఎవరికి ఓటేయాలో ఇప్పటికే ఒక అంచనాకు వచ్చేశారు. ఇక మిగిలింది ఓటే వేయడమే. పార్టీ ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు, అధికార పార్టీపై ఉన్న వ్యతిరేకతే తనను గెలిపిస్తాయని టీడీపీ అభ్యర్థి చింతమనేని ప్రభాకర్ ఆత్మవిశ్వాసంతో ఉండగా, ఐదేళ్లలో అమలు చేసిన పథకాలు తనను గెలిపిస్తాయిని వైసీపీ అభ్యర్థి కొఠారు అబ్బయ్య చౌదరి విశ్వాసంతో ఉన్నారు. టీడీపీ, వైసీపీ అభ్యర్థులపై ఉన్న వ్యతిరేకత తనకు కలిసొస్తుందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆలపాటి నరసింహమూర్తి ఆశగా ఎదురు చూపస్తున్నారు.

ఘనంగా ఆదిశంకరుని జయంతి

ద్వారకాతిరుమల/ఉంగుటూరు/ఏలూరు కార్పొరేషన్ మే12: జగద్గురువు ఆదిశంకరాచార్యుని జయంతిని ద్వారకాతిరుమల శ్రీవారి క్షేత్రంలో ఆదివారం వైభవంగా నిర్వహించారు. శివాలయంలో ఆదిశంకరుని విగ్రహాన్ని ఒక ప్రత్యేక పల్లకిలో ఉంచి అలంకరించి, పండితుల వేదమంత్రోచ్చరణల నడుమ విశేష పూజలు జరిపారు. తరువాత మంగళ వాయిద్యాల నడుమ నగర సంకీర్తన జరుపుతూ క్షేత్ర పురవీధుల్లో ఊరేగించారు. వైశాఖ శుద్ధ పంచమి నాడు ఉద్భవించిన అవతారమూర్తి ఆదిశంకరాచార్యులు సాక్షాత్తు పరమేశ్వర స్వరూపమని పండితులు చెబుతున్నారు. బాల్యంలోనే వేద విద్యా పారంగతుడైన ఆయన శృంగేరీ, పూరి, ద్వారక, బదరీ క్షేత్రాల్లో పీఠాలను స్థాపించి ఎన్నో గ్రంథాలను రచించారు. కైకరం శ్రీపార్వతీ సమేత రామలింగేశ్వరాలయంలో ఆదివారం ఆది శంకరాచార్యులు జయంతి నిర్వహించారు. తొలుత ఆది శంకరాచార్యుని చిత్రపటానికి పూలమాలవేసి శంకరాచార్య విరచిత స్తోత్ర పారాయణం నిర్వహించారు. లలిత సహస్ర నామ పారాయణం చేసిన మహిళలకు నూతన దుస్తులను అందజేశారు. సత్సంగ్ అధ్యక్షుడు కొచ్చర్లకోట శ్రీనివాసరావు, కార్యదర్శి రుద్రపాక వియ్యన్న శర్మ, అర్చకులు లంక శ్యాం త్రినాథ్, సత్సంగ్ సభ్యులు పాల్గొన్నారు. ఏలూరు అగ్రహారంలోని జనార్ధనస్వామి ఆలయంలో భగత్ రామానుజాచార్యులు, జగద్గురువు ఆదిశంకరాచార్యుని జయంతి నిర్వహించారు. ఈఓ గుబ్బలరామపెద్దింట్లరావు, సిబ్బంది భక్తులకు తగు ఏర్పాట్లు చేశారు. రామచంద్రరావుపేటలోని శ్రీవారి ఆలయం వద్ద జరుగుతున్న వైశాఖ బ్రహ్మోత్సవాలలో భాగంగా విశేష పూజలు జరిపారు. భక్తు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ద్వారకాతిరుమల క్షేత్రపురవీధుల్లో పల్లకి వాహనంలో ఊరేగుతున్న ఆదిశంకరాచార్యులు

పోస్టల్ బ్యాలెట్ మహిమేనా..

- విద్యాశాఖ ముఖ్య కమిషనర్ ప్రవీణ్ ప్రకాష్ 15న జిల్లా పర్యటన
- భరించలేమంటున్న ఉపాధ్యాయులు

ఏలూరు మే 11: ఎన్నికల ప్రక్రియ పూర్తి కాకుండానే ఉపాధ్యాయులపై కక్ష్య సాధింపు మొదలైంది. పోస్టల్ బ్యాలెట్ సరళిలో సుమారు 80 శాతం ఓటింగ్ అధికార వైసీపీకి వ్యతిరేకంగా పడిందనే సర్వేలు చెప్పడంతో ఇక ఉపాధ్యాయులను భయాందోళనలు గురి చేయడానికి విద్యా శాఖ ముఖ్య కమిషనర్ ప్రవీణ్ ప్రకాష్ పర్యటిస్తున్నారని ఉపాధ్యాయ లోకం భావిస్తోంది. పాఠశాలలకు వేసవి సెలవులు ఇవ్వక మునుపే సాలుసరి పరీక్ష ఫలితాలను అంచనా వేయడానికంటూ తల్లిదండ్రులతో సమావేశాలు ఏర్పాటు చేయాలని ఆ సమావేశంలో పాఠశాల అభివృద్ధి, ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న జగనన్న విద్యాకానుకలు, ట్యాబ్‌ల పంపిణీ, నాడు-నేడు , మధ్యాహ్న భోజన పథకం మొదలగు వాటి గురించి వివరించాలని నోట్ పెట్టి ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. ఈ విషయమై ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన తర్వాత ఇలా సమావేశాలు పెట్టడం చట్ట విరుద్ధమని వినతిపత్రం ఇవ్వగా వెంటనే ఎన్నికల కమిషన్ స్పందించి మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ అమలులో ఉన్నందున ఈ విధమైన తల్లిదండ్రులు సమావేశాలు జరపరాదంటూ ఉత్తర్వులు ఇవ్వడంతో ప్రవీణ్ ప్రకాష్ తన ఉత్తర్వులు నిలుపుదల చేయాల్సివచ్చింది.

పోస్టల్ బ్యాలెట్ సరళి చూసి అక్రోషం

ఇక పోస్టల్ బ్యాలెట్ సరళి అందరినీ విస్తుపోయేటట్లు చేసింది. రాష్ట్ర ఎన్నికల చరిత్రలో ఇంత పెద్ద ఎత్తున పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకొన్న సంఘటనలు ఎన్నడూ చోటు చేసుకోలేదని సీనియర్ ఉద్యోగులు, రిటైర్డు ఉపాధ్యాయులు చెబుతున్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ముఖేష్ కుమార్ మీనా తెలిపిన వివరాలు ప్రకారం 25 పార్లమెంటరీ స్థానాలకు 4,44,216 ఓట్లు, 175 అసెంబ్లీ స్థానాలకు 4,44,218 ఓట్లు పోలయ్యాయని తెలిపారు. ఈ ప్రక్రియలో పోస్టల్ బ్యాలెట్ వినియోగంలో సుమారు 90 శాతం ఓటింగ్ నమోదైనట్లు సమాచారం. కొన్ని అసెంబ్లీ నియోజకవర్గాలో 100శాతం ఓటింగ్ పూర్తియింది. ఈ సరళి చూస్తే ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలు ఖచ్చితంగా ప్రభుత్వ వ్యతిరేక ఓటుగానే భావించాల్సి వస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. మండుటెండలో సుమారు 60 నుంచి 170 కిలో మీటర్ల దూరం ఉద్యోగులు కూడా ఖర్చును, శ్రమను లెక్కను చేయకుండా ఓ పక్క ఎన్నికల విధులను, శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూనే తమ పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవడం కొంతమంది ఐఏఎస్‌లకు మింగుడుపడడం లేదు. అందులో ప్రథముడుగా విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ ఉంటాడని సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఎన్నికల శిక్షణ కార్యక్రమాలలో మునిగి ఉన్న ఉపాధ్యాయులను భయభ్రాంతులను చేసి తమ వైపు తిప్పుకోవడానికి ఈ నెల 15న జిల్లా పర్యటన షెడ్యూల్‌ను ప్రకటించడం అందరినీ ఆశ్చర్యపరిచింది. మే 12, 13 తేదీ అర్ధరాత్రి, తెల్లవారుజాము వరకు ఎన్నికల ప్రక్రియలో పాల్గొన్న ఉపాధ్యాయులు కొందరికైతే, 14న కూడా కలెక్షన్ పాయింట్‌లో డ్యూటీలు ఉంటుండగా, ఎన్నికల డ్యూటీ ముగించుకొని ఇంటికి చేరే లోపో ఈ ఐఏఎస్ గారిని ఎలా ఎదుర్కోవాల్సి వస్తోందని తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

15న ప్రవీణ్ ప్రకాశ్ ఏలూరు జిల్లా పర్యటన

ఈ నెల 15వ తేదీన ప్రవీణ్ ప్రకాష్ ఏలూరు జిల్లా పర్యటనకు వస్తున్నారని వార్త ఉపాధ్యాయ వర్గాల్లో తీవ్ర ఆందోళన కల్గిస్తోంది. ఈ సదరు ఐఏఎస్ వారు వేసవి సెలవుల్లో పది పరీక్షలలో ఫెయిల్ అయిన విద్యార్థుల శిక్షణా కార్యక్రమాల గురించి. , విద్యాకానుకల పంపిణీ గురించి, ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఐఎఫ్‌బీ ప్యానెల్స్, స్మార్ట్ టీవీ, ట్యాబ్‌ల గురించి ఆయన నేరుగా పరిశీలిస్తారని తెలపడం ఉపాధ్యాయులను తీవ్ర వత్తిడికి గురిచేస్తోంది. ఇదంతా పోస్టల బ్యాలెట్ మహిమేనని ఉపాధ్యాయ సంఘాలు అంటున్నాయి.

వైసీపీ నాయకులు సైతం బెంబేలు !

ఇదిలా ఉండగా ఐఏఎస్ ప్రవీణ్ వ్యవహార శైలిపై అధికార వైసీపీ నాయకులు కూడా అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈయన గారి వ్యవహార శైలి వల్ల కాస్త అటుఇటూగా ఉన్న సానుభూతి పరుల ఓట్లు కూడా తమకు దక్కవేమోనని భయపడుతున్నారు. ఇప్పుడు ఈ ఐఏఎస్ వ్యవహార శైలిని గుర్తెరిగిన ఉపాధ్యాయులు ఈ ఎన్నికలలో ఏవిధంగా వ్యవహరిస్తారోనని వైసీపీ నాయకులు ఆందోళన చెందుతున్నారు.

క్రైం వార్తలు

ట్రావెల్ బస్సు ఢీకొని రెండేళ్ల చిన్నారి మృతి



ప్రమాదానికి కారణమైన బస్సు మృతి చెందిన సిద్దు(2)(ఫైల్ ఫోటో)

నల్లజర్ల, మే 12: అన్న కొడుకు అంటే బాబాయ్‌కి ఎంతో మమకారం, కొడుకుకు సైతం బాబాయ్ అంటే చాలా ఇష్టం. రోజూ బైక్ ఎక్కించుకుని చక్కర్లు కొట్టడం అలవాటు. అయితే వీరి బంధాన్ని విధి వక్రీంచి బస్సు రూపంలో మృత్యువు కబలించింది. ఆదివారం నల్లజర్ల ప్రియాంక కన్వెక్షన్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ద్వారకాతిరుమల మండలం గుణ్ణంపల్లి గ్రామానికి చెందిన గోన్నూరి రాజు, మరియమ్మ దంపతుల కుమారుడు సిద్దూ(2)మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి.. రాజు దంపతులు సిద్దూ తీసుకుని దూబచర్లలోని బంధువుల ఇంట శుభ కార్యక్రమానికి వచ్చారు. వారితోపాటు రాజు సోదరుడు సూర్యచంద్రరావు కూడా వచ్చాడు. నల్లజర్ల బస్టాండ్‌లో తమ బంధువులను కలిసేందుకు సిద్దూను బైక్ ఎక్కించుకుని దూబచర్ల నుంచి వస్తుండగా నల్లజర్లలో ప్రియాంక కన్వెక్షన్ హల్ వద్ద సర్వీస్ రోడ్డులోకి వెళ్లే క్రమంలో వెనుక నుంచి ప్రైవేటు ట్రావెల్ బస్సు ఢీకొట్టింది. ఈ ఘటనలో సిద్దూ అక్కడికక్కడే మృతి చెందగా సూర్యచంద్రరావు తీవ్ర గాయాలు కావడంతో ఏలూరు ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా రాజు దంపతులకు సిద్దూ ఏకైక సంతానం.

వెయ్యి లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం



ఏలూరు క్రైం, మే 12 : జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి ఆదేశాల మేరకు జిల్లా ఎస్ఈబీ అదనపు ఎస్పీ ఎన్.సూర్యచంద్రరావు ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా ఎస్ఈబీ బృందాలు దాడులు నిర్వహించాయి. రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో సారా, మద్యం, గంజాయి, నగదు అక్రమ రవాణా జరుగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టారు. దీనిలో భాగంగా ఆదివారం జిల్లాలోని చింతలపూడి, భీమడోలు, జంగారెడ్డిగూడెం, నూజివీడు, పోలవరం, ఏలూరు, కైకలూరు ఎస్ఈబీ పోలీస్ స్టేషన్ అధికారులు, చెక్‌పోస్టుల వద్ద సిబ్బంది కలిసి ఈ దాడులు నిర్వహించారు. సారా తయారీ, విక్రయదారులపై రెండు కేసులు నమోదు చేసి వారి నుంచి 30 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నారు. వెయ్యి లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. డ్యూటీపెయిడ్ లిక్కర్ కలిఇ ఉన్నవారిపై ఆరు కేసులు నమోదు చేసి 33.48 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. నాన్‌డ్యూటీ పెయిడ్ కింద రెండు కేసు నమోదు చేసి 35.4 లీటర్ల మద్యాన్ని, మోటారు సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 10 కేసులలో తొమ్మిది మంది వ్యక్తులను అరెస్టు చేశారు. మిగిలిన వారిని అరెస్టు చేయాల్సి ఉంది. ఐదు ప్రాంతాల్లో కార్డెన్‌సర్చ్ నిర్వహించి ఒకరిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు అదనపు ఎస్పీ సూర్యచంద్రరావు తెలిపారు.



చాట్రాయి మండలం జనార్దనవరంలో మోడల్ పోలింగ్ స్టేషన్


ఎన్నికల విధులకు కైకలూరు వచ్చిన వివిధ ప్రాంతాల ఉద్యోగులు..


పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలు తీసుకువెళుతున్న సిబ్బంది..


పోలీస్ సిబ్బందికి సూచనలిస్తున్న కైకలూరు టౌన్ సీఐ ఆకుల రఘు



నేడే పోలింగ్

» ఉదయం 7 గంటల నుంచి ప్రారంభం » పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు » బూత్‌లకు చేరిన సిబ్బంది

ఎప్పుడెప్పుడా అని నాయకులతో పాటు ఓటర్లు ఎదురుచూస్తున్న పోలింగ్ తేదీ రానేవచ్చింది. ఓటర్లు తమకు నచ్చిన నాయకులను ఎన్నుకునేందుకు ఆతృతగా ఉన్నారు. కాగా అధికారులు పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు చేశారు. పటిష్ఠ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉదయం 7 గంటలకల్లా పోలింగ్ ప్రారంభం కానుంది. ఓటర్లంతా తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అధికారులు కోరుతున్నారు.

కైకలూరు, మే 12: ఎన్నికల సిబ్బంది సామగ్రితో ఆయా కేంద్రాలకు చేరుకున్న తరువాత ఎవరూ పోలింగ్ కేంద్రం దాటి వెళ్ళవద్దని కైకలూరు రిటర్నింగ్ అధికారి కే. భాస్కర్ ఆదేశించారు. ఆదివారం కైకలూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో నియోజకవర్గంలోని 235 పోలింగ్ కేంద్రాలకు 2033 మంది ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు ఈవీఎంలు, వీవీ ప్యాట్‌లు, ఇతర ఎన్నికల సామగ్రిని తీసుకుని తమకు కేటాయించిన బస్సులలో ఆయా ప్రాంతాలకు వెళ్లారు. స్ట్రాంగ్ రూం ప్రాంతంలో పటిష్ఠ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులకు అన్ని సదుపాయాలను ఏర్పాటుచేశారు. సోమవారం ఉదయం 7 గంటలకు మాక్ పోలింగ్ నిర్వహించి పోలింగ్‌ను ప్రారంభించాలని సూచించారు. ఉదయాన్నే పోలింగ్‌కు ఒక గంట ముందే అన్నింటిని సిద్ధం చేసుకుని ఎన్నికల ప్రక్రియ ప్రారంభించాలన్నారు. ఏవైనా సాంకేతిక లోపాలు తలెత్తితే తక్షణమే ఉన్నతాధికారులను సంప్రదించాలన్నారు. కైకలూరు నియోజకవర్గంలోని ఒక పోలింగ్ కేంద్రంలో వెయ్యి మంది ఓటర్లు ఉంటే ఐదుగురు ఉద్యోగులు ఎన్నికల విధులు నిర్వహిస్తారని అంతకంటే ఎక్కువ ఉంటే ఆరుగురు నిర్వహిస్తారన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి ఒక మైక్రో అబ్జర్వర్, ఒక పోలీస్ ఉంటారని 235 పోలింగ్ బూత్‌లకు గాను పీవోలు 35, ఏపీవోలు 35, ఓపీవోలు 774 మంది, మైక్రో అబ్జర్వర్లు 235 మంది, ఎస్ఎస్ఎస్ టీం 60 మంది, 24 మంది సెక్టార్ అధికారులు విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో 235 పోలింగ్ బూత్‌లు, 2,05,604 ఓటర్లున్నారు. వీరిలో పురుషులు 1,01,196, స్త్రీలు 1,04,404, ట్రాన్స్‌జెండర్లు 4 గురు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. 235 పోలింగ్ బూత్‌లకు గాను ఇప్పటికే అధికారులు సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ గ్రామాలను గుర్తించారు. హైపర్ సెన్సిటివ్ గ్రామాలు 24 గాను, సెన్సిటివ్ గ్రామాలు 39గా గుర్తించారు. ఈ సమస్యాత్మక గ్రామాల్లో భారీగా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగానే పలువురిపై బైండోవర్ కేసులును నమోదు చేశారు. నియోజకవర్గంలో 5 మోడల్ పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. వాటిలో రెండు కైకలూరు పట్టణంలో స్థానిక బైపాస్ రోడ్డు ఓరియంటల్ యూపీ స్కూల్లో 119వ బూత్, కైకలూరు గ్రామ పంచాయతీలో 126వ బూత్‌ను పోలింగ్ కేంద్రాలుగా ఏర్పాటుచేశారు. అదేవిధంగా మండవల్లి జడ్పీ హైస్కూల్‌లోని 38వ బూత్‌ను, ముదినేపల్లి మండలంలో శ్రీహరిపురం శివారు రంగాపురంలో 63వ పోలింగ్ బూత్, కలిదిండి మండలం ఎస్సార్పీ అగ్రహారంలో 197వ బూత్‌ను మోడల్ పోలింగ్ బూత్‌లుగా ఏర్పాటు చేశారు. వీటిలో కైకలూరు 119వ పోలింగ్ బూత్‌ను మహిళా మోడల్ పోలింగ్ స్టేషన్‌గా ఏర్పాటుచేశారు. ఈ బూత్‌లో ఎక్కువమంది మహిళలు ఓటుహక్కును వినియోగించుకోనున్నారు.

కలిదిండి: మండలంలో సోమవారం నిర్వహించే పోలింగ్‌కు సర్వం సిద్ధం చేశామని తహసీల్దార్ దశిక వంశీ తెలిపారు. మొత్తం 63 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశామన్నారు. ఒక్కో పోలింగ్ కేంద్రంలో ఐదుగురు సిబ్బంది ఉంటారన్నారు. ఆరు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుండగా అక్కడ పటిష్ఠ పోలీస్ బందోబస్తు ఉంటుందన్నారు. కలిదిండి మండలంలో ఉన్న 56 వేల మంది ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. ఓటర్ల స్లిప్‌లు అందరికీ పంపిణీ చేశామన్నారు. ఎస్.ఆర్పీ అగ్రహారంలో మోడల్ పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేశారు.

ముదినేపల్లి: పోలింగ్‌కు ముదినేపల్లి మండలంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. మండలంలోని 61 పోలింగ్ కేంద్రాల్లో 49,377 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వీరిలో 24,915 మంది మహిళలు కాగా, పురుషులు 24,185, థర్డ్ జెండర్ ఓటర్లు నలుగురు ఉన్నారు. మండలంలో నూతనంగా ఓటు హక్కు పొందిన 295 మంది సోమవారం ఓటు వేయనున్నారు. పోలింగ్ నిర్వహణకు పోలింగ్ కేంద్రాల వద్ద షామియానాలు ఏర్పాటు చేయటంతోపాటు మౌలిక సదుపాయాలు కల్పించారు. తహసీల్దార్ ఎస్ఎల్ఎస్ కుమారి, ఎంపీడీవో మురళీ గంగాధరరావు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. పోలింగ్ నిర్వహణకు పీవో, ఏపీవోతోపాటు ఇతర సిబ్బంది ఎన్నికల మెటీరియల్‌తో పోలింగ్ కేంద్రాలకు ఆదివారం రాత్రికి చేరుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద 90 మంది పోలీస్ సిబ్బందిని బందోబస్తుకు ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ వెంకట్ కుమార్ తెలిపారు. వీరికి తోడు సచివాలయాల మహిళా పోలీసులు కూడా విధులు నిర్వహిస్తారని తెలిపారు. ముదినేపల్లి మండలంలో పెయ్యేరు శివారు రంగాపురంలోని ఎంపీఈఎస్‌లో 63వ నంబరు పోలింగ్ కేంద్రాన్ని మోడల్ పోలింగ్ కేంద్రంగా ఏర్పాటు చేశారు. ఈ పోలింగ్ కేంద్రం వద్ద ఆకర్షణీయంగా స్వాగత ద్వారం ఏర్పాటు చేసి ఓటర్లకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా షామియానా, క్యూ లైన్లు ఏర్పాటు చేశారు. ఓటర్లకు అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ ఎస్.లక్ష్మీ నరసకుమారి తెలిపారు. ముదినేపల్లి - కైకలూరు జాతీయ రహదారి పక్కనే ఉండటంతో ఈ పోలింగ్ కేంద్రం చూపరులను ఆకట్టుకుంటున్నది.

నూజివీడు నియోజకవర్గంలో...

నూజివీడు టౌన్, మే 12: సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సామగ్రితో అధికారులు పోలింగ్ స్టేషన్‌లకు చేరుకున్నారు. నూజివీడు సారథి ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన పంపిణీ కేంద్రం నుంచి ఈవీఎంలు తదితర సామగ్రిని ప్రిసైడింగ్ ఆఫీసర్లు తరలించారు. నూజివీడు నియోజకవర్గంలోని నూజివీడు, ముసునూరు, ఆగిరిపల్లి, చాట్రాయి మండలాల్లో గల 286 పోలింగ్ స్టేషన్‌లకు సంబంధించి 286 మంది ప్రిసైడింగ్ ఆఫీసర్లు, మరో 286 మంది అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లు, ఏపీవోలు 912 మంది ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నట్లు ఆర్వో వై.భవాని శంకరి తెలిపారు. మొత్తం నియోజకవర్గం వ్యాప్తంగా 30 రూట్‌లలో ఎన్నికల సామగ్రి తరలింపునకు 75 బస్సులను ఏర్పాటు చేయటం జరిగిందని, ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టినట్లు ఆమె తెలిపారు.

చాట్రాయి: చాట్రాయి మండలంలో 18 గ్రామ పంచాయతీల పరిధిలోని 51 పోలింగ్ స్టేషన్లలో సోమవారం జరిగే పోలింగ్‌కు సర్వం సిద్ధం చేసినట్లు తహసీల్దార్ విశ్వనాథరావు తెలిపారు. మండలంలో మొత్తం 43,322 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. పురుషులు 21,667 మంది, స్త్రీలు 21,654 మంది ఉన్నారు. పోలింగ్ కేంద్రాలలో తాగునీరు, విద్యుత్, షామియానా ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు ఆదివారం సాయంత్రం చేరుకున్నారు. మండలంలో జనార్దనవరం గ్రామంలోని 36వ పోలింగ్ స్టేషన్‌ను మోడల్ పోలింగ్ స్టేషన్‌గా గుర్తించటంతో అదనపు హంగులు సమకూర్చారు. ఎస్సై కేసీహెచ్ స్వామి మాట్లాడుతూ మండలంలో పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించటానికి డీఎస్పీ, సీఐ పర్యవేక్షణలో 50 మంది సివిల్ పోలీసులు, 35 మంది కేంద్ర బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేశారని, సమస్యాత్మక గ్రామాల్లో కేంద్ర బలగాలతో పటిష్ఠ బందోబస్తుతో పాటు వెబ్ కాస్టింగ్, సీసీ కెమేరాలు ఏర్పాటు చేశామన్నారు. రాజకీయ పార్టీలు, ప్రజలు నిబంధనలు పాటిస్తూ పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించటానికి అధికార యంత్రాంగానికి సహకరించాలని ఎస్సై విజ్ఞప్తి చేశారు.

ముసునూరు: మండల వ్యాప్తంగా 57 పోలింగ్ కేంద్రాల్లో సోమవారం జరగనున్న సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌కు నిర్వహణ సిబ్బంది ఎన్నికల సామగ్రితో ఆదివారం సాయంత్రం చేరుకున్నారు. 57 పోలింగ్ కేంద్రాలకు ఆరుగురు సెక్టార్ ఆఫీసర్లు, 57 మంది పీవోలు, 57 మంది ఏపీవోలు, 240మంది ఓపీఈవోలు ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్నట్లు తహసీల్దార్ జవహర్ బాజి తెలిపారు. అలాగే 22 మంది మైక్రో అబ్జర్వర్లను నియమితులయ్యారని, వీరు మండల వ్యాప్తంగా పోలింగ్ నిర్వహణను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారని తహసీల్దార్ తెలిపారు.

ఆగిరిపల్లి: ఆగిరిపల్లి మండల ప్రజలు రాజకీయ నాయకుల భవిష్యత్తు నిర్ణయించటానికి సిద్ధమయ్యారు. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఎన్నికల సమరానికి తమ ఓటుతో భవిష్యత్తును నిర్ణయించుకోవడానికి రంగం సిద్ధం అయింది. మండలంలో పురుష ఓటర్లు 24,926 కాగా మహిళా ఓటర్‌లు 25,406గా ఉన్నారు. మండలంలో మొత్తం 25 గ్రామాలకు 59 పోలింగ్ స్టేషన్లు ఉండగా, ఆగిరిపల్లిలో ఏడు పోలింగ్ బూత్‌లలో ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు.

బరిలో నిలిచిన అభ్యర్థులు వీరే..

నూజివీడు

- కొలుసు పార్థసారథి — టీడీపీ
- సి.వెంకటేష్ — బీఎస్పీ
- మరీదు కృష్ణ — కాంగ్రెస్
- మేకా వెంకట ప్రతాప్ అప్పారావు — వైసీపీ
- ఆముదాల ఇస్సాకు — స్వతంత్ర
- ఎస్.ఎస్.పి చంద్రరావు — ,,
- ఆముదాల ఇస్సాకు — ,,
- కొలుసు కమల లక్ష్మీ — ,,
- బొట్ల శివసత్యనారాయణ — ,,
- మందలపు శ్రీనివాసరావు — ,,

మొత్తం ఓటర్లు : 2,37,139
పురుషులు: 1,17,398
మహిళలు : 1,19,730
ట్రాన్స్ జెండర్లు: 11
పోలింగ్ కేంద్రాలు : 286


కొలుసు పార్థసారథి
టీడీపీ


మేకా వెంకట ప్రతాప్ అప్పారావు
(వైసీపీ)


మరీదు కృష్ణ
కాంగ్రెస్

కైకలూరు

- కామినేని శ్రీనివాస్ — బీజేపీ
- దూలం నాగేశ్వరరావు — వైసీపీ
- నాగేశ్వరరావు మన్నేపల్లి — బీఎస్పీ
- బొడ్డు నోబుల్ — కాంగ్రెస్
- కమతం నిరీక్షణరావు — భారత చైతన్య యోజన
- గొంతుపులుగు సతీష్‌కుమార్ — జైభీమ్ రావ్
- లావేటి వీరశివాజీ — ఆల్ ఇండియా ఫార్వర్డ్‌బ్లాక్
- అనుమోలు సోమేశ్వరరావు — స్వతంత్ర
- కొప్పుల విజయబాబు — ,,
- కోటి శ్రీనివాసరావు — ,,
- గణేష్ బాలి — ,,
- గునుకుల నారాయణ — ,,
- చెన్నంశెట్టి సోమసుందర్ — ,,
- బొడ్డు కిరణ్‌కుమార్ — ,,
- మాదాసు సత్యనారాయణ — ,,

మొత్తం ఓటర్లు : 2,05,604
పురుషులు : 1,01,196
మహిళలు : 1,04,404
ట్రాన్స్ జెండర్లు: 4
పోలింగ్ కేంద్రాలు : 235


కామినేని శ్రీనివాస్
బీజేపీ


దూలం నాగేశ్వరరావు
వైసీపీ


బొడ్డు నోబుల్
కాంగ్రెస్

ఓట్ల పండుగకు ముందే నోట్ల పండుగ

» ఓటర్లకు పోటాపోటీగా డబ్బులు పంపిణీ
» పొరుగు ప్రాంతాల నుంచి భారీగా తరలివచ్చిన ఓటర్లు
» సందడిగా గ్రామాలు
» మాంసాహార దుకాణాలు కిటకిట



మండవల్లి, మే 12: సార్వత్రిక ఎన్నికల సందర్భంగా మండవల్లి మండలంలోని గ్రామాలు బంధువులతో ఒకవైపు పార్టీ నాయకుల హడావిడితో మరోవైపు సందడి నెలకొంది. పొరుగు ప్రాంతాల్లో నివాసం ఉంటున్న స్థానికులు ఓటు వేసేందుకు తమ స్వగ్రామాలకు ఇప్పటికే చేరుకున్నారు. దీంతో బంధు మిత్రులతో కుటుంబాల్లో పండగ వాతావరణం నెలకొంది. అలాగే పార్టీ నాయకులు తమ ఆధిపత్యం నిలుపుకునేందుకు ఓట్లను నోట్లతో కొనుగోలు చేసేందుకు డబ్బులు పంపిణీ హడావిడిలో నిమగ్నమయ్యారు. పార్టీలు ఓటరుకు రూ.2 వేలు చొప్పున పోటాపోటీగా డబ్బులు పంపిణీ చేసింది. ఇంటింటికి తిరుగుతూ ఓటర్ లిస్టులో నమోదైన పేర్లను ధ్రువీకరించుకుంటూ డబ్బుల పంపిణీలో ఎవరూ వెనుకంజ వేయలేదు. పొరుగు ప్రాంతాల నుంచి వచ్చిన ఓటర్లను సైతం ఆప్యాయంగా పలకరిస్తూ వారి జేబులో డబ్బులు పెడుతున్న దృశ్యాలు అనేకం కనిపించాయి. గత ఎన్నికల్లో ఎన్నడూ కనిపించని విధంగా ఇతర ప్రాంతాల్లో నివాసం ఉంటున్న ఓటర్లు స్వగ్రామానికి చేరుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఇప్పటికే అన్ని ఏర్పాటు చేశామని అధికార యంత్రాంగం చెబుతోంది. పోలీసు భద్రత కూడా శాంతి భద్రతల దృష్ట్యా కట్టుదిట్టం చేశారు.

ముదినేపల్లి: సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఓట్ల పండుగకు ముందు రోజు ఆదివారం ఓటర్లకు నోట్ల పండుగ వచ్చింది. శనివారం రాత్రి ఓటర్లకు 70 శాతంపైగా డబ్బులు పంపిణీ చేసినట్టు సమాచారం. దీంతో ఓటర్లు ఆదివారం నోట్ల పండుగ చేసుకున్నారు. ఒక్కో కుటుంబానికి రెండు పార్టీల తరఫున సుమారు రూ.8 వేల నుంచి 12 వేల వరకు డబ్బులు పంపిణీ జరగటంతో ఓటర్ల చేతిలో డబ్బులు పుష్కలంగా ఉన్నాయి. దీంతో ముదినేపల్లి ప్రాంతంలోని వేట మాంసం షాపులతోపాటు, చికెన్ షాపులు, చేపల మార్కెట్‌లు జనంతో కోలాహలంగా మారాయి.

కలిదిండి: మండలంలో ఓటర్లకు నగదు పంపిణీ చేశారు. మద్యం సరఫరా కూడా సాగుతోంది. ప్రధాన పార్టీ ఓటరుకు రూ.2 వేలు చొప్పున ఇవ్వగా, ప్రత్యర్థి పార్టీ అభ్యర్థి సైతం రూ.2 వేలు చొప్పున ఓటర్లకు అందజేశారు. గ్రామాల్లో పట్టపగలు పోటా పోటీగా నగదు పంపిణీ చేశారు. ఉపాధి నిమిత్తం ఇతర ప్రాంతాల్లో ఉండే వారికి రవాణా సదుపాయాలు ఏర్పాటు చేసి ప్రత్యేక ఆఫర్లతో రప్పిస్తున్నారు. ఇప్పటికే వీరంతా స్వగ్రామాలకు చేరుకున్నారు. పలు గ్రామాల్లో వైసీపీ నాయకులు రాజీనామా చేసిన వలంటీర్లతో ఓటర్లకు నగదు పంపిణీ చేయిస్తున్నట్టు సమాచారం.

నూజివీడు: నియోజకవర్గంలో పోలీస్‌ల హడావుడి లేకపోవడంతో రాజకీయ పార్టీలు ఓటర్లకు నోట్లు పంపిణీ యథేచ్ఛగా సాగింది. తమ ప్రత్యర్థులు ఎంత పంచుతున్నారు. అనే విషయం పై రాజకీయ నాయకులు ఆరా తీసుకోవడం కనిపించింది. కాగా ఆదివారం రాత్రికి డబ్బు పంపిణీ పూర్తి అవుతుంది. అయితే వెయ్యి రూపాయలు ఒప్పందం పైకి సాగినా, ప్రత్యర్థులను దెబ్బతీయడానికి కీలక ప్రాంతాల్లో రహస్యంగా రెండో విడత నోట్‌ల పంపిణీకి ప్రత్యర్థులు పాల్పడితే తాము రంగంలోకి దిగడానికి తెలుగుదేశం, వైసీపీ స్థానిక నేతలు సిద్ధంగా ఉన్నారు. ఓటర్లు మాత్రం గుంభనంగా ఉన్నారు. పందేలు మాత్రం రెండు పక్కలా జరుగుతున్నాయి.

ముసునూరు: సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లను నోట్లతో తమవైపు తిప్పుకునేందుకు నాయకులు డబ్బుల పంపిణీలో నిమగ్నమయ్యారు. ఆదివారం ఉదయం నుంచి అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు నగదు పంపిణీ చేపట్టారు. అధికార వైసీపీ నాయకులు, రాజీనామా చేసిన వలంటీర్లతో ఓటుకు వెయ్యి రూపాయలు చొప్పున ప్రతి ఓటర్‌కు పంపిణీ చేశారు. అలాగే వైసీపీకి దీటుగా టీడీపీ నాయకులు ఓటుకు వెయ్యి రూపాయలు చొప్పున పార్టీలకతీతంగా నగదు పంపిణీ చేశారు. నగదు పంపిణీతో పాటు ఇరు పార్టీల వారు ఓటర్లకు తాయిలాలు సైతం ఆదివారం రాత్రి పంపిణీ చేశారు. అధికార వైసీపీ మాత్రం నగదుతో పాటు సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను ఓటరుకు ఇచ్చి, వైసీపీకి ఓటు వేయకపోతే మీ పథకాలు ఆగిపోతాయంటూ ఓటర్లను భయపెడుతున్నారు. గత ఎన్నికలతో పోలిస్తే ఈ ఎన్నికల పై గ్రామాల్లో ప్రజలు నిశ్శబ్దంగా ఉన్నారు. ప్రధాన కూడళ్లల్లో సైతం ఆదివారం కూడా ఎన్నికలపై చర్చలు జరగకపోవడం ఏ పార్టీకి మేలు చేకూరుస్తుందో వేచి చూడాలి.


గ్రామోత్సవం నిర్వహిస్తున్న వేద పాఠశాల విద్యార్థులు


విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో గ్రామోత్సవం

ఘనంగా ఆది శంకరాచార్య జయంతి

ఆగిరిపల్లి, మే 12: ఆగిరిపల్లి శ్రీ లక్ష్మీనరసింహ వేద పాఠశాలలో ఆదివారం ఆది శంకరాచార జయంతి వేడుకలు ఘనంగా జరిగా యి. ఉదయం వేద పాఠశాల విద్యార్థులు శంకరాచార్య చిత్రపటానికి గ్రామోత్సవం జరిపి అనంతరం పాఠశాలలో వేద పారాయణం జరిపి పూజా కార్యక్రమం నిర్వహించారని పాఠశాల కార్యదర్శి సూర్య శర్మ అన్నారు. అలాగే ఆగిరిపల్లి విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శంకరాచార్య చిత్రపటానికి గ్రామోత్సవం నిర్వహించి స్థానిక పొగడచెట్ల మండపం వద్ద పూజలు చేసి ప్రసాద వితరణ చేశారు.



నూజివీడు - ధర్మాజీగూడెం రహదారి పై మార్జిన్‌లు భారీ కోతకు గురైన దృశ్యం

ప్రమాదాలకు ఆహ్వానం

కోతకు గురైన రోడ్లతో ప్రజల పాట్లు

నూజివీడు టౌన్, మే 12: నూజివీడు నియోజకవర్గంలోని అంతర్గత రహదారుల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. రహదారి మార్జిన్లు భారీ కోతకు గురై ఏళ్లు గడుస్తున్నా వాటి మరమ్మతులను పట్టించుకోకపోవడంతో ప్రమాదం పొంచి ఉంది. ఇందుకు ఉదాహరణ నూజివీడు-ధర్మాజీగూడెం ప్రధాన రహదా రిపై దిగవల్లి పంచాయతీ పరిధిలో రహదారి మార్జిన్ మూడుచోట్ల భారీగా కోతకు గురైంది. మూడేళ్ల క్రితం కురిసిన భారీ వర్షాలకు మార్జిన్ కోతకు గురై పక్కనే ఉన్న వాగులోకి కొట్టుకుపోయింది. దీంతో అటుగా వెళ్లే వాహనదారులకు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. ప్రధానంగా మామిడి సీజన్‌లో ఈ రహదారిపై భారీ వాహనాలు వెళతాయి. రాత్రిపూట ఏ మాత్రం మార్జిన్ దిగినా భారీ ప్రమాదం జరుగుతుంది. రహదారి ప్యాచ్ వర్క్‌ను నిర్వహించిన ఆర్అండ్‌బీ అధికారులు దీనిని పట్టించుకోవడం లేదని, తక్షణం రహదారి మార్జిన్‌లను ప్రమాద రహితంగా మార్చాలని పలువురు కోరుతున్నారు.

నూతనోత్సాహం

మంచి నేతను ఎన్నుకుందాం

ముదినేపల్లి, మే 12 : కొత్తగా ఓటు హక్కు పొందిన యువత ఓటేసేందుకు ఉత్సాహంతో ఉన్నారు. సోమవారం జరుగనున్న ఎన్నికల్లో పాల్గొని తొలిసారి ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఉవ్విళ్లూరుతున్నారు. నూతన ఓటర్ల మనోగతాలు ఇలా ఉన్నాయి.

\- ముదినేపల్లి

మార్పు తెచ్చే నాయకుడు కావాలి



నవతరం మారాలి. రాజకీయాలను పక్కన పెట్టి నవ్యాంధ్రప్రదేశ్ తలరాతను మార్చ గల నాయకుడిని ఎన్నుకోవాలి. యువత ప్రలోభాలకు గురికావద్దు. సమర్థుడైన నాయకుడికి పట్టం కట్టాలి.

\-కాగిత హేమశ్రీ, కాకరవాడ

అభివృద్ధి చేసే వారికి ఓటేయాలి



ఎన్నికల్లో మంచి నాయకుడిని ఎన్నుకోవాలి. తమ స్వార్థం వీడి, నీతి, నిజాయితీతో ఉండి ప్రజల సంక్షేమంతోపాటు అభివృద్ధి చేయగల సత్తా ఉన్న అభ్యర్థిని ఎన్నుకోవాలి.

\-రెడ్డి దుర్గా నాగమల్లేశ్వరి, పెయ్యేరు

చెరువులో స్నానానికి దిగి యువకుడి మృతి

ఆగిరిపల్లి, మే 12: అమ్మవారిగూడెం తిప్ప నివాసి షేక్ నాగూర్ (18) అనే యువకుడు చిన్నాగిరిపల్లి పంచాయతీ పరిధిలోని పుల్లేరుకుంట చెరువులో స్నానానికి వెళ్ళి బయటికి రాలేక శవమైనట్టు ఏఎస్సై తవేరియా నాయక్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నూజివీడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. శనివారం ఉదయం నుంచి తన కుమారుడు కనిపించటం లేదని మృతుడి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.


నూజివీడులో ఎన్నికల పరిశీలకుడు ఎస్‌పి రామన్

ఎన్నికల సామగ్రి పంపిణీ పరిశీలన

నూజివీడు టౌన్, మే 12: నూజివీడులో ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాన్ని ఆదివారం ఎన్నికల పరిశీలకులు ఎస్‌పి రామన్ పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ సిబ్బందిని పోలింగ్ కేంద్రాలకు తరలించే వాహనాల ఏర్పాట్లను, ఈవీఎం, వీవీ ప్యాట్‌లను, బ్యాలెట్ పత్రాలను, ఇతర సామగ్రిని పీవోలు చెక్ చేసుకునే విధానాన్ని ఆయన పరిశీలించారు.

తెలుసుకుందాం..

సిరా గుర్తు 72 గంటలు..



పోలింగ్ కేంద్రంలో ఓటు వేయడానికి ముందు ఓటరు చూపుడు వేలిపై సిరా చుక్కను గుర్తుగా పెడతారు. దీంతో ఓటరు మరోసారి ఓటు వేయడానికి వీలుండదు. దొంగ ఓట్ల కట్టడికి ఎన్నికల కమిషన్ ఈ నిబంధన రూపొందించింది. ఓటరు వేలిపై సిరా గుర్తు 72 గంటల పాటు చెరగకుండా ఉంటుంది. మైసూర్‌కు చెందిన మైసూర్ పెయింట్స్ అండ్ వార్నిస్ పరిశ్రమ తయారుచేసి ఇంకును 1962 నుంచి ఉపయోగిస్తున్నారు. సిరాలో 7.25 శాతం సిల్వర్, నైట్రేట్ కలపడం వల్ల తొందరగా చెరిగిపోదని చెబుతున్నారు.

\- ముదినేపల్లి

పోలింగ్ ఆలస్యమైతే..

ఏ కారణాలతోనైనా పోలింగ్ ప్రారంభం కావడం ఆలస్యమైతే సమయం పెంచరు. నిర్ణీత సమయానికి క్యూలైన్లో ఉన్నవారికి ఓటు వేసేందుకు అనుమతిస్తారు. ఎంత రాత్రి అయినాసరే వారంతా ఓటు వేసే వరకూ పోలింగ్ కొనసాగుతుంది. పోలింగ్ కేంద్రంలో కానీ, కేంద్రానికి 100 మీటర్ల పరిధిలో కానీ అభ్యర్థి మరే వ్యక్తికి కూడా ఫలానా గుర్తు, వ్యక్తికి ఓటు వేయాలని ప్రచారం చేయకూడదు. గ్రామాలు, పోలింగ్ కేంద్రాల పరిధిలో ఏదైనా కారణాలతో ఓటింగ్ బహిష్కరిస్తే రీపోలింగ్ నిర్వహించరు. పోలింగ్ కేంద్రంలోకి వెళ్ళడానికి అభ్యర్థి గన్‌మెన్‌కు అనుమతి లేదు. ఒక వేళ ఓటు వేసేందుకు గన్‌మెన్ వస్తే తన వద్ద ఉన్న ఆయుధాన్ని పోలీసుల వద్ద ఉంచి ఓటు వేసి తిరిగి వచ్చి తీసుకోవాలి. ఓటు వేసేటప్పుడు ఫోటోలు తీయడం, వీడియో చిత్రీకరణ నేరం. ఇది రహస్య ఓటింగ్‌కు భంగం కలిగిస్తుంది.

నకిలీ ఓటుకు చెక్

టెండర్ ఓటు



మీ ఓటును వేరొకరు వేశారా.. అయినా ఆందోళన చెందాల్సిన పనిలేదు. ఎన్నికల సంఘం సెక్షన్ 42 ప్రకారం టెండరు ఓటు వేసే హక్కు కల్పించింది. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ ద్వారా కాకుండా పేపర్ బ్యాలెట్ ద్వారా ఓటేసే అవకాశం కల్పిస్తారు. ముందుగా గుర్తింపు కార్డుతో పోలింగ్‌బూత్‌లో ప్రిసైడింగ్ అధికారి వద్దకు వెళ్లాలి. మీరు ఓటు వేయలేదని ముందుగా వారికి చెప్పాలి. మిమ్మల్ని కొన్ని ప్రశ్నలు అడుగుతారు. కొన్ని పత్రాలు కూడా అడగచ్చు. తర్వాత పేపర్ బ్యాలెట్ ద్వారా ఓటు వినియోగించుకునేందుకు అనుమతి పొందవచ్చు. టెండర్ బ్యాలెట్ ఓటర్ల వివరాలను ప్రిసైడింగ్ అధికారులు ఫారం-17లో నమోదు చేస్తారు. ఈ ఫారం 5వ కాలంలో ఓటరు సంతకం లేదా వేలిముద్రను తీసుకున్న తర్వాత వారికి బ్యాలెట్ పేపర్‌ను అందజేస్తారు. ప్రత్యేక ఓటింగ్ కంపార్ట్‌మెంట్‌లో మీరు ఎంచుకున్న అభ్యర్థికి చెందిన ఎన్నికల గుర్తుపై స్వస్తిక్ ముద్రను వేయాలి. ఓటును ఎవరికి వేశారో బయటకు కనబడకుండా బ్యాలెట్ పత్రాన్ని మడిచి కంపార్ట్‌మెంట్ బయటకు వచ్చి పీవోకు అందించాలి. బ్యాలెట్ పత్రాన్ని టెండర్ ఓటుగా పీవో మార్క్ చేసి ప్రత్యేక కవర్‌లో వేరుగా ఉంచుతారు. కౌంటింగ్ రోజున లెక్కిస్తారు. ఏదైనా పోలింగ్ బూత్‌లో టెండర్ ఓట్లు 14 శాతానికి మించితే ఆ బూత్‌లో రీపోలింగ్ నిర్వహిస్తారు.

\- ద్వారకా తిరుమల